సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 18 నవంబర్ 2023 : పేజీలు 17

## వడ్డెర కులస్తుల అభ్యున్నతి

# బిఆర్ఎస్‌తోనే సాధ్యం

### ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద



గాజులరామారం మేజర్ న్యూస్ : వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య ఆధ్వర్యంలో గాజుల రామారం డివిజన్ వెంకటేశ్వరా గార్డెన్స్ లో శుక్రవారం నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వడ్డెర సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం వడ్డెర సంఘంసభ్యులు మిగతా 2లో

## కేటీఆర్ రోడ్ షోకు

# విశేష స్పందన

- నినాదాల హెూరు... గులాబి మయంగా రోడ్లు
- కారు గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజార్టీ ఇవ్వాలని కేటీఆర్ ప్రజలకు విజ్ఞప్తి



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. కేటీఆర్ రోడ్‌షోకు ప్రజల్లోంచి విశేష స్పందన లభించింది. శ్రీరాంనగర్, రహ్మత్‌నగర్‌లో వెయిల సంఖ్యలో ప్రజలు కేట ీఆర్‌కు ఘన స్వాగతం పలుకుతూ కేసీఆర్, కేటీఆర్, మాగంటి గోపీనాథ్, పివీఆర్ జిందా బాద్ అంటు నినాదాలతో రోడ్లన్ని మారుమ్రోగాయి. ప్రజ లను ఉద్దేశించి కేటీఆర్ మాట్లా డుతూ కాంగ్రేస్, బీజేపి పార్టీ నాయకులు మాయమాటలు చెప్పి మోసపుచ్చడానికి మీ ముం దుకు వస్తున్నారు. గత తొమ్మి దినర యేండ్ల పాలనలో ముఖ్య మంత్రి కేసీఆర్ మీకు అందజేసిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని ఒక్కసారి గుర్తు చేసుకొని మీ అమూల్యమైన ఓటు ఏ పార్టీకి వేస్తే ఉపయోగమో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషి ఫలితంగా పెద్ద కంపినీలు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి ముందుకు మిగతా 2లో

## విజయోత్సవ ర్యాలీగా

# బండారి లక్ష్మారెడ్డి ప్రచారం

### - గులాబీమయమైన రామంతపూర్ డివిజన్



ఉప్పల్ మేజర్ న్యూస్ ': ఉప్పల్ నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా ప్రచారంలో స్పీడ్ పెంచిన బండారి లక్ష్మారెడ్డి , గురువారం నాడు ఉప్పల్ సర్కిల్లోని రామంతపూర్ డివిజన్ లో, వాసవి నగర్, కామాక్షిపురం, మిగతా 2లో

# దోచుకోవడం బిఆర్ఎస్ పార్టీకే సాధ్యం

- ప్రజలకు సేవలు అందించడానికి రాజకీయంలోకి వచ్చా
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం
- ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి పథంలో నడిపిస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ లో సిండికేట్ బ్యాంక్ కాలనీ , యాదవ్ బస్తి, కుమ్మరి బస్తీ, పాతబస్తీ, మల్లికార్జున కాలనీ, బడగూడ కాలనీలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, నియోజకవర్గం మిగతా 2లో

సూర్య

శనివారం
18 నవంబర్ 2023

# దోచుకోవడం బిఆర్ఎస్ పార్టీకే సాధ్యం

**మొదటి పేజీ తరువాయి :** కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరావు ప్రచారం నిర్వహించారు. బండి రమేష్ రాకతో ఓల్డ్ బోయిన్పల్లి వాసులు ఇంటింటా హారతులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రజలకు సేవలు అందించడానికి రాజకీయంలోకి వచ్చానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ దోచుకోవడం దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. వృా ఎద్ధులకు, వికలాంగులకు పెన్షన్స్ రాలేదని ప్రజలు తెలిపారని అన్నారు. అదేవిధంగా డ్రైనేజ్ వ్యవస్థ, సరిగ్గా లేదని, త్రాగునీటి లైన్ లో డ్రైనేజీ వాటర్ కలుస్తున్న పట్టించుకునే నాథుడు లేదని వారు అంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు రాక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రములో బిఆర్ఎస్ నాయకుల అరాచకమైన పాలన చేస్తున్నారు అని ప్రజలు అంటున్నారని ఆరోపించారు. తెలంగాణలో కుటుంబ పాలన గడీల పాలన చేస్తున్న కేసీఆర్ మనకు ముఖ్యమంత్రి కావడం మన దురదృాఎష్టకరమన్నారు. మన అవసరాలను అడ్డుపెట్టుకొని పిల్లల జీవితాలను తాకట్టు పెట్టి కమిషన్లకు కక్కుర్తి పడి నాణ్యతలేని ప్రాజెక్టులను నిర్మాణం చేసి దోచుకున్నారని ఆరోపించారు.

ఏ గల్లికి వెళ్లినా ప్రజలందరూ సమస్యలతో ఏ కరువు పెడుతున్నా రన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం అభివృాఎద్ధి చేశామంటున్నారు. అభివృా ఎద్ధి కంటే అవినీతి కమిషన్లు వచ్చే పనులు మాత్రమే చేశారని మండిపడ్డారు. బీజేపీ అబద్ధాలు చెబుతూ నీ అకౌంట్లో 15 లక్షలు వేస్తాం, లక్షల ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్పి యువతను కులాల, మతాల పేరిట రెచ్చగొట్టి వాళ్ళ భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. యువతను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడం కాదు.. వారికి ఉపాధి, ఉద్యోగ, విద్య, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలన్నారు. కేంద్రంలో 10 సంవత్సరాల నుండి అధికారంలో ఉండి ఏం అభివృాఎద్ధి చేసారో చెప్పండని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు అమ్ముకోవడం తప్ప వేరే మార్గం తెలియదన్నారు. కాంగ్రెస్ గెలిస్తే తాము అభివృాఎద్ధి చేస్తాం, పేదలను ఆదుకుంటామని, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆడవిబిడ్డలు ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి కేసీఆర్ పాలనలో దాపురించిం దన్నారు. కూకట్ పల్లి ప్రజలు ఒక్కసారి అవకాశ మిచ్చి భారీ మెజార్టీతో గెలిపించా లని బండి రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో డివి జన్ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్ , మహిళా నా యకురాలు విజయలక్ష్మి, అరుణ రెడ్డి, భగవం తరెడ్డి, అశోక్, షాషు, అత్తర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

## మాధవరం కృష్ణారావును గెలిపించండి

## కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్‌లో శుక్రవారం కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరంను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రోణంకి జగన్నాథం, ముషిని శ్రీనివాస్‌గౌడ్, అల్లాపూర్ డివిజన్ యూత్‌ప్రసిడెంట్ దేవరింటి మస్తాన్‌రెడ్డి, మస్థాన్‌రెడ్డి, పిల్లి తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# కేటీఆర్ రోడ్ షోకు విశేష స్పందన

**మొదటి పేజీ తరువాయి :** రావడంతో పాటు తెలంగాణకు ప్రపంచ దేశాల్లో గుర్తుంపు వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర ఏ రాష్ట్రాల్లో కనిపిస్తున్నాయని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి తోడుగా ఉండాలని విజ్ఞప్తి చేస్తు కారు గుర్తుపై ఓటు వేసి మాగంటి గోపీనాథ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంంలో మాజి ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, ఇన్‌చార్జ్ కట్టెల శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్ష్యులు సంజీవ, కృష్ణ మోహన్, నేతలు కంజర్ల పల్లవి యాదవ్, నజీర్, శ్రీకాంత్, సంతోష్ గౌడ్, శివరాజ్, శ్రవణ్ పటేల్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

## బిఎస్‌పి పార్టీ అభ్యర్థి సంజీవరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి చేస్తానని స్థానిక బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి బి సంజీవరావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బి ఎస్ పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సంజీవరావు కూకట్ పల్లిలో శుక్రవారం విస్తృాఎత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఎస్పీ పార్టీ విధి విధానాలను ప్రజలకు తెలియపరుస్తూ బడుగు బలహీన వర్గాలు బలపరిచిన తనను భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ప్రజలను కోరారు. అట్టడుగు వర్గాల వారికి సామాజిక న్యాయం జరగాలంటే బీఎస్పీ అధికారంలోకి రావాలని సంజీవరావు పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాగులమ్మ దేవతకు స్రవంతి పూజలు



జగద్గిరిగుట్ట, మేజర్ న్యూస్: నాగుల చవితిని పురస్కరించుకొని మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమస్త సమాజం బాగుండాలని అందులో మనం ఉండాలన్న సంకల్పంతో స్రవంతి నాగులమ్మ దేవతకు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ సనాతన ధర్మంలో హిందూ మతానికి ఎంతో గొప్పతనం ఉందని కార్తీక మాసంలో వచ్చే నాగుల చవితి సందర్భంగా నాగులమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా సమాజంలో ఉన్నవారందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్‌కు మైనారిటీల సంపూర్ణ మద్దతు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు మసీదుల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ మైనారిటీలను కలిసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బడి మసీదు, ఏక్మినార్ షాబాద్ చౌక్, జమీర్ మసీద్, యూనివర్సిటీ మసీదు వద్ద ఆదం సంతోష్ కుమార్‌కి సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు మైనారిటీలు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మైనారిటీలకు న్యాయం జరుగుతుందని, సికింద్రాబాద్‌లో కాంగ్రెస్‌ను గెలిపించుకుని తీరుతామని మైనారిటీలు తెలిపారు. ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ మానిఫెస్టోలో మైనారిటీలకు పెద్ద పీట వేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యా సంస్థల్లో సంక్షేమ పథకాల్లో మైనారిటీలతో సహా అన్ని వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగ మైనారిటీ యువతకు, మహిళలకు సబ్సిడీ ఋణాలను అందించేందుకు ఏటా రూ.వెయ్యి కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. అబ్దుల్ కలాం తౌఫా – ఏ – తలీం పథకం ద్వారా పి.హెచ్.డి, ఎంఫిల్ పూర్తి చేసిన ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, ఇతర మైనారిటీ యువతకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని పేర్కొన్నారు. ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల నియామకానికి ప్రత్యేక డిఎస్సీని పెట్టనున్నట్లు వెల్లడించారు. తనను భారీ మెజారిటీతో గెలిపించి సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు.

# వడ్డెర కులస్తుల అభ్యున్నతి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**మొదటి పేజీ తరువాయి :** బిఆర్ఎస్ అభ్యర్థి కె. పీ.వివేకానందకు తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద మాట్లాడుతూ బిసిలోని వడ్డెర కులస్థుల అభ్యున్నతి కోసం కృాఎషి చేసిన గొప్ప నాయకుడు సీఎం కెసిఆర్ అని అన్నారు. బీసీ బందు ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లక్ష రూపాయల అర్థిక సహాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ మాత్రమేనని తెలిపారు. మన సంక్షేమం కోసం పనిచేసే నాయకుడు సీఎం కెసిఆర్ మార్గదర్శకత్వంలోని బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించేందుకు నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో 3 నెంబర్ పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, సంఘం సభ్యులు పిట్ల మల్లేష్, గండయ్య, ఎర్ర లక్ష్మయ్య, మంజునాథ్, గిరిబాబు, హనుమయ్య, దశరథ్, పూజారి, రాజు, రాములు, ఎస్.మల్లేష్, శ్రీను, ఎల్లమ్మ, సురేష్, మల్లేష్, శంబీపూర్ యాదగిరి, రాజు, వెంకటేష్, శ్రీను నవీన్, రాములు, పరమేష్, గంగాధర్, శివరాత్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన్సురాబాద్ డివిజన్‌లో బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలో శుక్రవారం బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి సతీమణి కమల సుధీర్ రెడ్డి హాజరై కారు గుర్తుకు ఓటు వేయమని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మన్సురాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ ఇంచార్జి జక్కిడి మల్లారెడ్డి, పార్టీ యువజన నాయకుడు రఘువీర్ రెడ్డి, మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్, సీనియర్ నాయకులు కుమార్, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ ర్యాలీగా బండారి లక్ష్మారెడ్డి ప్రచారం

**మొదటి పేజీ తరువాయి :** వివేక్ నగర్, శ్రీనివాసపురం ఈస్ట్, ఓల్డ్ రామంతాపూర్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ భారీ ఎత్తున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలు కాలనీల ప్రజలు జనసంద్రంగా తరలివచ్చి, పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ నేథ్యంలో బండారి లక్ష్మారెడ్డి కు, రామంతాపూర్ డివిజన్ ప్రజలు వీర తిలకం దిద్ది, మంగళ హారతులతో విజయోస్తూ అంటు దీవించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి ప్రచారం చేస్తూ, ప్రభుత్వ పథకాలను, కేసీఆర్ బీమా–ప్రతీ ఇంటికి ధీమాను, మేనిఫెస్టోను ప్రజలకు స్పష్టంగా వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. ప్రజాదరణతో ముందుకు సాగుతూ, చిరు వ్యాపారులను కలుసి, బట్టల షాపులో మిషిన్ కుట్టి, హోటల్లో పూరీలు వేసి, మీ పనిలో సాయపడతానంటూ, వారి ఓట్లు తనకు వెయ్యాలని అభ్యర్థించారు. ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ పాదయాత్రలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

**- బండి రమేష్‌ని ఆశీర్వదించండి అందుబాటులో ఉంటాడు - హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి**

**- ఓల్డ్ బోయిన్‌పల్లిలో బండి లకుమాదేవి ఇంటింటికి ప్రచారం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, 13 రోజులు కష్టపడి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కార్యకర్తలు కృాఎషిచేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ ను గెలిపిస్తే, ఐదు సంవత్సరాలు మీ సేవకుడిగా అందుబాటులో ఉండి పనిచేస్తారని ఆయన సతీమణి బండి లకుమా దేవి తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ సతీమణి బండి లకుమాదేవి తన భర్త గెలువుకై ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక మల్లికార్జున కాలనీ మసీదు బస్తీ పాతబస్తీ బడగూడా బస్తీలలో పార్టీ కార్యకర్తలతో కలసి జోరుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుంచి మహిళలు బయటకు వచ్చి లకుమాదేవిని ఆత్మీయంగా పలకరిస్తూ ఆడపడుచుల నుదుట బొట్టు పెడుతూ తమ మద్దతు తెలిపారు. అపార్ట్మెంట్ల వాసులు స్వయంగా కిందకి దిగి లకుమాదేవిని ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లకుమాదేవి వారితో ముచ్చటిస్తూ రెండుసార్లు తెరాస పార్టీకి అవకాశం ఇచ్చారు, ఈసారి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే బండి రమేష్ సేవాతత్వం ఏమిటో అందరికి అర్థం అవుతుందని ఓటర్లను అభ్యర్థించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ పాదయాత్రలో భాగంగా లకుమాదేవి బోయిన్పల్లి లోని శ్రీ సాయి ఎంక్లేవ్ లో నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదగిరి , మల్లికార్జున యాదవ్ , మహేంద్ర యాదవ్, అరుణ, లతా యాదవ్ , మనీష్ యాదవ్ , అన్సర్ , అమిత్ , ఇమ్రాన్ , అశోక్ , ఓమర్ తదితరులు పాల్గొన్నారు

# ‘మోడిజం.పవనిజంతో బీఆర్ఎస్ శాడిజం అంతం’

## బిట్ల రమేశ్ అధ్యక్షతన జరిగిన బీజేపీ-జనసేన ఆత్మీయ సభలో పార్టీ శ్రేణుల జోష్...!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః బీజేపీ ప్రభుత్వం రాగానే యువతకు ఉద్యోగాలు పక్కాఅని ,తెలంగాణ యువత భవిష్యత్తుకు బీజేపీ గెలుపు భరోసా ఇస్తుందని రాజ్యసభ సభ్యుడు డా.కే.లక్ష్మణ్ అన్నారు. పీఎంగా మళ్ళీ మోడీ రావాలంటే రాష్ట్రంలో బీజేపీ సర్కార్ రావాలని,ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూసరాజు గెలవాలని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోవడం వల్లే యువత ఆత్మహత్యలు చేసుకుంటుందని, ప్రవల్లిక ఆత్మహత్యను బీఆర్ఎస్ రాజకీయం చేసిందన్నారు. తెలంగాణ కోసం అమరులైన యువకుల ఆత్మలు ఘోషిస్తున్నాయని డా.కే.లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేసారు. కేసీఆర్ సీఎం కుర్చీవూడేలా బీజేపీ గెలుపు రావాలని అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థికి జనసేన శ్రేణులు సంపూర్ణ మద్దతు పలికాయి. ముషీరాబాద్ మహమ్మది ఫంక్షన్ హాల్లో జనసేన,బీజేపీ మిత్రపక్షాలు ఆత్మీయ సమ్మేళనం జనసేన ముషీరాబాద్ ఇన్‌చార్జ్ బిట్లరమేశ్ ఆధ్వర్యంలో జరిగింది..జనసేన తరఫున యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.ఓబీసీమోర్చ జాతీయ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు డా.కే.లక్ష్మణ్ ,బీజేపీ అభ్యర్థి పూసరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బిట్లరమేశ్ మాట్లాడుతూ పక్కాలోకల్ ముషీరాబాద్ స్థానికుడు పూసరాజు గెలుపు ఖాయమన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో బీజేపీ ,జనసేన మిత్రపక్షాలు కావునా ప్రత్యక్షంగా ఎన్నికల పోరులో జనసేన శ్రేణులు పాల్గొంటాయన్నారు. బీజేపీ అభ్యర్థి పూసరాజులు జనసేన నేతల సంఘీభావం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.



జనసేననేతలు దామోదర్‌రెడ్డి, రాజలింగం,సురేశ్‌రెడ్డి,నరేశ్‌గౌడ్. అరవింద్,వరుణ్,నాగేశ్,నవీన్,విజయ్‌బండారి తోపాటు బీజేపీనేతలు బుర్రరాజ్‌కుమార్, పూసశ్రీకృష్ణ,మద్దూరి శివాజీ,శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.మోడిజం,పవనిజంతో కాంగ్రెస్,బీఆర్ఎస్ శాడిజాలను ఎదుర్కొంటామని ఇరుపక్షాల నేతలు పేర్కొన్నారు.

# దేవిరెడ్డికి బ్రాహ్మణ అర్చక సంఘం, శ్రీ శివశక్తి నిత్యాన్నదాన సేవా సమితి సంపూర్ణ మద్దతు

**- అభివృద్ధి ప్రదాత సుధీర్‌రెడ్డిపై వంగా ఆరోపణలు అర్ధరహితం - దేవిరెడ్డికి ఓటేద్దాం**

**- అభివృద్ధికి పట్టం కడదాం -శ్రీ శివశక్తి అన్నదాన సేవా సమితి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమంచి సమాజ నిర్మాణం కోసం ప్రజా సంక్షేమాన్ని కోరుకునే నాయకునికి ఎన్నికల్లో పట్టం కట్టాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే నిరంతరం ప్రజల మధ్య ఉంటు ఎల్బీనగర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రధాత దేవిరె డ్డి సుధీర్‌రెడ్డికే తమ మద్దతు ఉంటుందని బ్రాహ్మణ అర్చక సంఘం, శ్రీ శివశక్తి నిత్యాన్నదాన సేవా సమితి సభ్యులు తెలిపారు. గత ముప్పై సంవత్సరాలుగా ప్రజా సేవకునిగా ఉంటు ప్రజా సంక్షేమం కోసం పని చేసే దేవిరెడ్డికి బ్రాహ్మణ అర్చక సంఘం, శ్రీ శివశక్తి నిత్యాన్నదాన సేవా సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని వారు పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా నియోజకవర్గంలోని కాలనీల వాసులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రజల సౌకర్యార్థం పార్కులు, స్విమ్మింగ్ పూల్స్, సులభతరమైన ప్రయాణానికి ట్రాఫిక్ రహిత రహదారులను నిర్మించిన దేవిరెడ్డిపై కొంత మంది తమ స్వార్ధ రాజకీయాల కోసం విమర్శించడం హేయమైన చర్య అని శ్రీ శివశక్తి అన్నదాన సేవా సమితి అధ్యక్షులు రాజుశివ గురుస్వామితో పాటు పలువురు గురు స్వాములు ఖండించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి ప్రధాతగా పేరొందిన సుధీర్‌రెడ్డి పై మధుసూదన్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు సబబు కాదని, దేవాలయాన్ని అడ్డుపెట్టుకొని ఇలాంటి ఆరోపణలుచేయడం హేయమైన చర్య అని వారు పేర్కొన్నారు. తన వ్యక్తి గత స్వార్ధం కోసం దేవాలయాన్ని అడ్డుపెట్టుకొని విమర్శలు చేయడం వంగా మానుకోవాలని శ్రీ శివశక్తి అన్నదాన సేవా సమితి రాజుశివ గురుస్వామి, ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు సుధీర్‌శర్మ, రామ్‌శర్మ, అయ్యప్ప స్వామి భ క్తుల మండలి అధ్యక్షులు ఆనంద్‌రావు స్వామి, గోపాలం స్వామి, రామాకాంత్ శివ స్వామిలు హితవు పలికారు. ప్రజా సంక్షేమం కోసం పని చేస్తు ప్రజల మన్ననలు పొందే వారిపట్ల ప్రతిపక్షాలు విమర్శలుచేయడం మామూలేనని ఇలాంటి విషయాలను ప్రజలు పట్టించుకోకుండా ముఖ్యంగా అర్చక సమాజం నిరంతరం ప్రజా సంక్షేమాన్ని కోరుకునే అభివృద్ధి ప్రధాత దేవిరెడ్డికి మన మద్దతు ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభ



ఎన్టీఆర్ స్టేడియంలో కోటిదీపోత్సవం వైభవంగా జరుగుతుంది.ఇప్పటివరకు వచ్చిన అతిథులు వీరే– తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధ,బీజేపీ ఓబీసీ అభ్యర్థి డా.కే.లక్ష్మణ్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి,హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,ఏపీ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు అతిథులుగా విచ్చేచి ఆధ్యాత్మిక శోభను రెట్టింపు చేసారు.నాలుగోరోజు వేడుకలో భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

**–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## రామంతాపూర్ డివిజన్‌లో పరమేశ్వర్ రెడ్డి ప్రచారం



ఉప్పల్ మేజర్ న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ డివిజన్ పరిధిలోని మజీద్ ఈ కుతుబ్ షాహీ మసీద్ దగ్గర ముస్లీం సోదరులను కలిసిన ఉప్పల్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి. మైనారిటీ సామాజికవర్గానికి ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ కాంగ్రెస్సేనని, ఈసారి కూడా కాంగ్రెస్ వైపు ఏకపక్షంగా మద్ధతుగా నిలబడాలని కోరటం జరిగింది. నవంబర్ 30 వ తారీకు జరిగే పోలింగ్ లో తమ ఓటును హస్తము గుర్తుకు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని మైనార్టీ సోదరులను కోరారు, తనకు ఒక అవకాశం ఇస్తే అభివృా ఎద్ధి చేసి చూపిస్తానని అన్నారు

## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడా లో అయ్యప్ప స్వామీ ఆలయంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరావు , ఆలయ కమిటీ చెర్మన్ కృాఎష్ణా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కచ్చితంగా మలక్ పేటలో కాషాయం జెండా ఎగరవేస్తాం



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: ఎన్నికల ప్రచారంలో బిజెపికి ఓటు వేసి గెలిపించాల్సిందిగా మలక్ పేట్ బిజెపి అభ్యర్థి సం రెడ్డి సురేందర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం సైదాబాద్ డివిజన్లో ఇంకేంటి ప్రచారం నిర్వహించారు. సంరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం లోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఓటు వేసి గెలిపించా ల్సిందిగా ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో సైదా బాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కావు అరుణ రవీం దర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్ర జి, బిజెపి సీనియర్ నాయకులు కొత్త కావు రవీందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

**డాక్యుమెంట్స్ పోయినవి**

నేను బండ సాంబశివరావు, తండ్రి: బండ పెంటయ్య నివాసము: ప్లాట్ నెం. 76, అన్నపూర్ణ నగర్, బడంగ్‌పేట్ (గ్రా॥), బాలాపూర్ (మం॥), రంగారెడ్డి (జిల్లా), తెలంగాణ (రా॥), నేను నాయొక్క ఇంటి డాక్యుమెంట్స్ సంఖ్య 2405/1999ని ఇల్లు మార్చు సమయంలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికినచో సంప్రదించగలరు. ఫోన్: 7842592919

**LOSS OF DOCUMENTS**

I, Banda Sambasiva Rao. S/O Banda Pentaih R/O Pno76, Annapurna Ngr. Badanga Peta (V). Balapur Mdl. RR Dist. T.S. Lost My Sale Deed Documents No. 2405/1999. While Shifting House Material. If Found Please Call. 7842592919.

**LOSS OF DOCUMENTS**

I, Kandukuri Pitchaya Chary S/O Kandukuri Brahmana Charyulu R/O Fno 806/2, Smr Vinay Harmony County Bandlagudajagir Rajendranagar RR Dist, Hyd-86, T.S. While Travelling From Sec'bad To Bandlagudajagir. I Lost My Original Passport Bearing No Y653091 Issued On 17/06/1987 at Hyderabad. If Found # 9052868182.

# ఎల్బీనగర్ సమగ్ర అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మళ్ళీ గెలవాలి

## హస్తినాపురం డివిజన్‌లో జోరుగా టిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినపురం డివిజన్ లో బీ ఆర్ యస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డి.సుదీర్ రెడ్డి కి మద్దతుగా డివిజన్ పలు కాలనీ లో శ్రీ వెంకటేశ్వర కాలనీ వెంకటేశ్వర కాలనీ ఫేస్ 1 వెంకటేశ్వర కాలనీ పేస్టు2 దేవికి ఎంక్లేవ్ హుడా భారతి నగర్ శివగంగ హిల్స్ కాలనిలో బీ ఆర్ యస్ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించిన టిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజ్జల మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్, హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ, ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను తెలియజేసారు. కారు గుర్తుకు ఓటు వేసి మరొక్కసారి ఎమ్మెల్యే బీ ఆర్ యస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా గెలవాల్సి ఉందని ప్రజలు ఆ దిశగా మద్దతు ఇవ్వాలని అలాగే ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని గెలిస్తేనే నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు . ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అమలు చేస్తుందని అన్నారు .ఆసరా పెన్షన్ల ద్వారా ఎంతో మంది మహిళలు వృద్ధులు వికలాంగులు వితంతువులు లబ్ధి పొందుతున్నారని గతంలో 200ఉన్న పెన్షన్ను 2000 రూపాయలు చేశారని రానున్న ఎన్నికల అనంతరం మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ అవుతారని అందుకే ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షన్ 5 వేలకు పెంచుతూ ముఖ్యమంత్రి ప్రజలకు వాగ్దానం చేశారని అన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు కళ్ళ ముందు కనబడుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మే రెడ్డి ఉదయ రెడ్డి , జనరల్ సెక్రెటరీ నాగిరెడ్డి, హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, పల్లం శ్రీనివాస్ , బిక్షపతి ముదిరాజ్ ,మహిళ అధ్యక్షురాలు ఆదిలక్ష్మి ,మాజీ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ గోపి అనిత , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన జొల్లు ఆనంద్ రావు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్రం కలిగించాలని, తప్పు చేస్తే నాయకులను ప్రజలు నిలదీసే సందర్భం రావాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో స్వతంత్ర అభ్యర్థి గా బరిలో దిగిన జొల్లు ఆనంద్ రావు పేర్కొన్నారు. శుక్రవారం యూసుఫ్ గూడా లో విలేఖరులతో మాట్లాడారు. కారమ్ బోర్డు గుర్తు తో జూబ్లీహిల్స్ నుంచి ఎన్నికల్లో పోటీచేస్తున్నానని, ఇక్కడ శాసనసభ్యులు తనపై తప్పుడు కేసు ని పెట్టారని, ఇలా ఎంతో మందిపై కక్ష సాధింపు చర్యలు చేప్పట్టడం తో ఆయన ఓటమే ధ్యేయంగా జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థి గా బరిలో దిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. బోరబండ సైట్ 3లో నివాసిస్తున్న జొల్లు ఆనంద్ రావు ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలిసి మద్దతు అడుగుతున్నారు. జూబ్లీహిల్స్ లో మార్పు అవసరం అని భావించి ఎలా అయినా ప్రజల కి ప్రభుత్వ వైఫల్యాలు గురించి వివరిస్తున్నానని టైగర్ ఆనంద్ అన్నారు.

## కార్తీక మాసంలో వన భోజనాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కార్తీక మాసంలో వన భోజనాలకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం, ఆరోగ్య సందేశాన్ని కార్తీక వనభోజనాలు మనకు చాటిచెబుతున్నాయని, దేశ సంస్కృతి సంప్రదాయాలను, హైందవ ధర్మ మార్గాన్ని అనుసరించి అనాదిగా వస్తున్న ఎన్నో పర్వదినాలను మనం పాటిస్తూ వస్తున్నామని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ శ్రీ వాసవి ఆర్య వైశ్య సంఘం సభ్యులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిసారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీకమాస వనభోజన సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగలరని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కృష్ణమూర్తి గుప్తా, అనిల్, పవన్ కుమార్, వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్‌లో ముఠాగోపాల్ ప్రచారం...



రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ముషీరాబాద్ బీఆర్ఎస్ అడ్డాఅని ధీమా వ్యక్తం చేసారు. ముషీరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముఠాగోపాల్ అడిక్‌మెట్, రాంనగర్, కవాడిగూడలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువనేతలు ముఠాజయసింహ, వి.శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు ముఠాపద్మానరేశ్, ,శివముదిరాజ్ ,ముడారపు రాకేశ్, పోతుల శ్రీకాంత్, వై.శ్రీనివాస్,ముచ్చకుర్తిప్రభాకర్-పద్మ, బింగి శ్రీనివాస్, సాయిక్రిష్ణ,డేగల భిక్షపతి యాదవ్, కిరణ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, శ్యాంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార గుర్తుకే ఓటువేయాలని బీఆర్ఎస్‌నేతలుప్రజలను కోరారు. -ముషీరాబాద్‌మేజర్‌న్యూస్

## మోసం చేసే నాయకులను ప్రజలు నమ్మొద్దు

**మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి నియోజక వర్గంలో బిజెపి పార్టీకి షాక్**

**బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి రాష్ట్ర ఎస్టీ మోర్చా కౌన్సిల్ మెంబర్ గోపాల్ నాయక్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసే నాయకులను ప్రజలు నమ్మవద్దని కూకట్ పల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎస్టీ మోర్చ కౌన్సిల్ మెంబర్ పి.గోపాల్ నాయక్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి మాజీ కార్పొరేటర్ బాబురావు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ అధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు వారిని స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీని, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మొద్దు అని తెలిపారు. బీజేపీ మతం పేరిట రాజకీయాలు చేస్తోందని, ఈ పార్టీకి ప్రజలు అవసరం లేదన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలందరూ ఒక్కటే అనే భావన లేదన్నారు. హిందువులు ముస్లింల పేరిట లొల్లిలు తప్ప మరో మాట ఉండదన్నారు.

## చంపాపేట్ డివిజన్‌లో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ ; తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పవనాలు ఇస్తున్నాయని, ఎల్బీనగర్ నియోజకవర్గంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. దానికి నిదర్శనం స్వచ్ఛందంగా అధికార పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న నాయకులు, కార్యకర్తలు. చంపాపేట్ డివిజన్లో కర్మన్ఘాట్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కి గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ కౌన్సిలర్ బిక్షపతి గౌడ్, లక్ష్మణ్, పెంటయ్య గౌడ్ ,విట్టల్, ప్రభాకర్, సత్యనారాయణ గౌడ్ ,జై చంద్ర గౌడ్ ,అంజయ్య ,దశరథ ముదిరాజ్ ,కారంపూడి పద్మనాభం ,వీరేష్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు కండువా కప్పి ఆహ్వానించిన మధు యాష్కీ గౌడ్.

## చంపాపేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను స్వాగతిస్తున్న ప్రజలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఈరోజు చంపాపేట్ డివిజన్‌లో ని మాధవ నగర్ కాలనీ బూత్ నంబర్ 431 మరియు 432 ఎనికల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థిని మధు యాష్కీ గౌడ్ కి మద్దత్తుగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమంలో గోపాల్ ముధిరాజ్, జంగయ్య గౌడ్, అనసూయ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, ముఖేష్, కార్తీక్, దీపక్, సాయి కిరణ్ మొదలగువారు పాల్గొన్నారు.

## 'ముషీరాబాద్‌లో కాషాయం జెండా ఎగరడం ఖాయం'-పూసరాజు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ముషీరాబాద్ నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగరడం ఖాయమని బీజేపీ అభ్యర్థి పూసరాజు పేర్కొన్నారు.కవాడిగూడ డివిజన్‌లో ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూసరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పాదయాత్ర చేస్తూ ఇంటింటికి ప్రచారం చేసారు. డివిజన్ అధ్యక్షుడు మహేందర్ బాబు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. దోమలగూడలోని పూల్‌బాగ్ శ్రీనల్లపోచమ్మ దేవాలయం నుండి ప్రచారం ప్రారంభించారు. అరవింద్‌నగర్ కాలనీ, న్యూఅంబేద్కర్‌నగర్‌కాలనీతో పాటు పలు బస్తీలో పాదయాత్ర చేసారు.కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, బీజేపీసీనియర్ నేత వెంకటేశ్, రమేశ్‌రాం,శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు, లింగంగౌడ్.శ్రీనివాస్‌ముదిరాజ్, చిత్రకుమార్‌గౌడ్, గంట శ్రీనివాస్, పరుశురాం, విఠల్, లక్ష్మణ్ ,దిలీప్‌యాదవ్ తరణ్,పూసశ్రీకృష్ణ, బుర్రారాజ్‌కుమార్ మీడియా ఇన్‌ఛార్జ్,మద్దూరి శివాజీ పాల్గొన్నారు.

## ఆజం పురాలో ప్రచారం నిర్వహిస్తున్న తీగల అజిత్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: తెలంగాణలో సీఎం కేసీఆర్ కి మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని మలక్ పేట్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్ రెడ్డి అన్నారు.అజాం పురా డివిజన్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.తీగల అజిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలే అభివృద్ధి పనులు తన విజయానికి సోపానాలని అన్నారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే మలక్ పేట్ ని మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మలక్ పేట్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ రాధా,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ భూమేష్, మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# స్కీముల పేరిట స్కామ్‌లు

- భూములు, చెరువులే కాకుండా పథకాలనూ కబ్జా
- రేషన్ కార్డులు లేక నిరుపేదల పరేషాన్
- ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రభుత్వ భూములు, చెరువులే కాకుండా ప్రభుత్వ పథకాలు సైతం అవినీతిమయమైనాయని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం, శుక్రవారం చంపాపేట, గడ్డి అన్నారం, చెతన్యపురి, నాగోల్ డివిజన్లలో కార్పొరేటర్లు వంగా మధుసూదన్రెడ్డి, బద్దం ప్రేమ్మహేశ్వర్రెడ్డి, రంగ నర్సింహ్మగుప్త, చింతల అరుణ సురేందర్యాదవ్లతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి నేటి వరకు రేషన్ కార్డులు ఇవ్వలేని కేసీఆర్ ప్రభుత్వ పథకాలను ఏవిధంగా అమలు చేస్తాడన్నారు. కేసీఆర్కు తమ కుటుంబం ఆస్తులు పెంచుకోవడంపై ఉన్న శ్రద్ధ, పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడంపై లేదని ధ్వజమెత్తారు. ప్రతీ పథకానికి రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటారని, కేసీఆర్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వక పోవడం వల్ల ఎంతో మంది నిరుపేదలు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాలేక పోతున్నారన్నారు. ఓవైపు కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులు ఉన్నవారే అర్హులని పేర్కొనడంలో కేసీఆర్ కుటిల నీతి ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పథకాలను కేవలం తమ ఎన్నికల స్టంట్గా మార్చుకుందే తప్ప, నిరుపేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో కాదన్నారు. ప్రతీ పథకాన్ని నిరంతర ప్రక్రియ అని పేర్కొంటూ, మొదట తమ అనుచరులకు పథకాలను వర్తింపజేసి మొత్తం ప్రజలందరికీ న్యాయం చేస్తున్నట్లుగా తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారు తప్ప నిజమైన అర్హులకు న్యాయం చేయాలనే ఉద్దేశం కేసీఆర్ ప్రభుత్వానికి లేదన్నారు. దళితబంధు, బీసీబంధు పథకాలను ఎంతమందికి ఇచ్చారో, ఎవరెవరికి ఇచ్చారో చూస్తేనే కేసీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యేల మోసపూరిత వైఖరి అర్థమవుతోందన్నారు. గృహలక్ష్మి పథకాన్ని కూడా ఓట్ల కోసమే ప్రకటించారు తప్ప ఆ పథకాన్ని అమలు చేసిన దాఖలాలు కానీ, అమలు చేయాలనే ఉద్దేశం కానీ కేసీఆర్ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రతిపక్షం నుంచి అధికార పక్షానికి అమ్ముడు పోయిన ఎమ్మెల్యే ఓవైపు తాను భూకబ్జాలు చేస్తూ, కబ్జాలకు తన అనుచరులను ప్రోత్సహిస్తూ భూబకాసురుడిగా మారాడన్నారు. తన అనుచరులు, బంధువులు అయినంత మాత్రాన ప్రభుత్వ పథకాలకు అర్హులు కాదా అని ఎమ్మెల్యే అంటున్నాడని, నిజమైన నిరుపేదలు ఈ పథకాలకు అర్హులు కాదా అని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. తన భజనపరులపై, బంధువులపై చూపే శ్రద్ధ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలపై చూపలేదన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన కావాలన్నా, ఎల్బీనగర్లో ఎమ్మెల్యే సుధీర్రెడ్డి అరాచకాలు బీజేపీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ను నమ్మితే కరెంటు తీగలపై ఉయ్యాల ఊగినట్టేనన్నారు. బీజేపీ పాలనలో ఎలాంటి ఆశ్రీత పక్షపాతం, బంధుప్రీతి ఉండదనడానికి ప్రధాని నరేంద్రమోడి పరిపాలనే నిదర్శనమన్నారు. బీజేపీని గెలిపిస్తే నిజమైన అర్హులకు న్యాయం జరుగుతుందన్నారు.

చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్రెడ్డి మాట్లాడుతూ..ఎన్నో ఏళ్ల నుండి ఎలాంటి పదవి లేకున్నా అనునిత్యం ప్రజాసేవలో ఉన్న సామ రంగారెడ్డిని ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత చంపాపేట డివిజన్ ప్రజలపై ఉందన్నారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డికి ఎన్నికల ప్రచారంలో ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. యువత, మహిళలు భారీ సంఖ్యలో బీజేపీలో చేరుతున్నారు. వివిధ మహిళా సంఘాలు, ప్రజాసంఘాలు సామ రంగారెడ్డికి మద్దతు ప్రకటించాయి. ప్రతీ డివిజన్లో, ప్రతీ కాలనీలో బీజేపీ, అనుబంధ సంఘాల శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి.

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేసిన మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::మలక్పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని తాజాగా విడుదల చేసిన మ్యానిఫెస్టోతో వార్ వన్సైడ్ అవుతుందని మలక్పేట కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్లో కాంగ్రెస్ మ్యానిఫెస్టో విడుదల తరువాత, ఆయన మలక్పేట్లోని పార్టీ ఎన్నికల కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఆరు గ్యారంటీలతో ప్రజలకు దగ్గరయ్యిందని, కొత్తగా 36 హామిలతో విడుదల చేసిన మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కోసం ప్రజల ముందుకు తీసుకొచ్చిన మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల వద్దకు తీసికెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడిపై ఉందన్నారు. ప్రతి డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మరో 12 రోజులు నిద్రాహారాలు మాని కష్టపడాలని కోరారు. ఎంఐఎంకు, బీజేపీ, బీఆర్ఎస్ అనధికారిక కూటమికి కాంగ్రెస్ మధ్య వార్ జరుగుతుందని, ఈ వార్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక ఎమ్మెల్యే అభ్యర్థిననే ఆలోచనతో పనిచేసి కాంగ్రెస్ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ గెలువుతోనే పేద, మధ్యతరగి ప్రజల కోసం ఇచ్చిన హామిలు అమలవుతాయని ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. ప్రచారాల జోరును మరింత పదును పెట్టాలని, ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు తీసికెళ్లాలన్నారు. ప్రత్యర్థి పార్టీల కుట్రలను తిప్పి కొడుతూ కాంగ్రెస్ సైన్యం సమైక్యంగా పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయసింహారెడ్డి, సంఘిరెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఉప్పల్‌లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న బిజెపి అభ్యర్థి ఎన్‌విఎస్‌ఎస్

ఉప్పల్ మేజర్ న్యూస్: ఉప్పల్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ శుక్రవారం నాడు ఉప్పల్ కూరగాయల మార్కెట్లో ప్రచార చేశారు , ఈ ప్రచారంలో భాగంగా గతంలో ఈ మార్కెట్ ఎంతో అభివృ ఎద్ధి చేశానని తాను మరో మారు గెలిస్తే ఇంకా చాలా అభివృఎద్ధి జరుగుతుందని ప్రభాకర్ అన్నారు, మార్కెట్ మొత్తం కలయ తిరిగి ప్రతి ఒక్కరిని కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్ కోరారు, ఉప్పల్లో ఏదైనా అభివృఎద్ధి జరిగిందంటే అది తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిందని మరోసారి గుర్తు చేశారు, నీతివంతమైన పాలన రావాలి అంటే మరోసారి ఉప్పల్లో బిజెపి జెండా ఎగరాలి అని తెలిపారు



## ఆదర్శవంతమైన పాలనను ఆదరించండి

### కెపిహెచ్బిలో సీనియర్ సిటిజన్స్, ముస్లింలతో ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఆదర్శవంతమైన పరిపాలన వేగంగా జరుగుతున్న అభివృఎద్ధితో పాటు దేశంలో ఎక్కలేని విధంగా సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్న కేసీఆర్ ను, బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కూకట్ పల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృఎష్ణారావు పేర్కొన్నారు. కెపిహెచ్బిలోని సీనియర్ సిటిజన్స్ తో , పిరోజ్ గూడా ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృఎద్ధిలో దూసుకుపోతూ దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ఈ స్థాయి రావడానికి కారణం సీఎం కెసిఆర్ అని అన్నారు. అదేవిధంగా అభివృఎద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో మూడోసారి మన సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి హ్యాట్రిక్ సాధించడం ఖాయం అన్నారు. మరోసారి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## సీనియర్ బిజెపి నేత సోము వీర్రాజును ప్రచారానికి ఆహ్వానించిన షేక్ షాజహాన్

### సానుకూలంగా స్పందించిన సోము వీర్రాజు



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారానికి రావాలని కోరుతూ బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకులు షేక్ షాజహాన్ ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు సోము వీర్రాజును కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి, జనసేన మిత్రపక్ష అభ్యర్థులుగా పోటీ చేస్తున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ లో ప్రభావం చూపే సెటిలర్ ఓట్లతోపాటు ప్రధానంగా ఆంధ్ర కాపు సామాజిక వర్గాలను ప్రభావితం చేస్తాయని అందుకే సోమ్ వీర్రాజు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో ప్రచారం చేయాలని కోరారు. దీనికి సోము వీర్రాజు సానుకూలంగా స్పందించినట్లు మైనార్టీ సెల్ నాయకులు షేక్ షాజహాన్ తెలిపారు

## యాకుత్ పురాలో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామన్న సామ సుందర్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::రాబోయే రోజుల్లో కచ్చితంగా యకుత్ పురా ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్ రెడ్డి.శుకవ్రారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐఎస్ సదన్ డివిజన్ లోని బాలాజీ నగర్, న్యూ బాలాజీ నగర్ కాలనీ,కృఎష్ణానగర్ కాలనీ ఫేస్ 1, ఆదర్శ్నగర్ కాలనీ శ్రీనివాస్ నగర్ కాలనీ లో పాదయాత్ర నిర్వహించారు.సామ సుందర రెడ్డి మాట్లాడుతూ ఐఎస్ డివిజన్లోని పలు కాలనీలలో బస్తీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అభివృ ఎద్ధి పనులే బీఆర్ఎస్ అభ్యర్థులు గెలువు అని పేర్కొన్నారు.తనకు ఓటు వేసి గెలిపించాల్సింది అభ్యర్థులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ మెట్టు భాస్కర్ రెడ్డి కాలనీ మరియు బస్తీ అసోసియేషన్ నెంబర్స్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

## నాకు ఒక అవకాశమివ్వండి : ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తన తండ్రి చేసిన అభివృాఎద్ధి ని తాను కొనసాగిస్థానని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ అన్నారు.తనను భారీ మెజార్టీతో గెలిపించాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డితో కలిసి శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ పరిధలోని రాయదుర్గంలో ఇంటింటి కి తిరుగుతూ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి చేసిన అభివృాఎద్ధి ని తాను సైతం కొనసాగిస్థానని, తనకు ఒక అవకాశం ఇవ్వాలని తెలిపారు. గడిచిన తొమ్మిదన్నర ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని, భూకబ్జాలు చేస్తూ అక్రమంగా డబ్బులు సంపాదించి ఇప్పుడు డబ్బులతో ఓట్లు కొనాలని చూస్తున్నారని ఇప్పుడు ప్రజలు చాలా చైతన్యమైయ్యారని తెలిపారు. బిఆరెస్ పాలకుల పట్ల ప్రజలు విసిగెత్తి పోయారని, మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పు బిజెపి తోనే సాధ్యమన్నారు. గతంలో కాంగ్రెస్ కు, టీఆరెస్ కు అవకాశం ఇచ్చారుని ఇప్పుడు బీజేపీ కి అవకాశం ఇవ్వాలని, ఈ నెల 30 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కు అన్ని మంచి జరగలానే ఎజెండాతో ముందుకు వచ్చిన రవన్న ను గెలిపించాలని, ముఖ్యంగా యువకులు బాధ్యత తీసుకోవాలన్నారు. మనకు అండగా ఉండే వ్యక్తి, పిలుస్తే పలికే వ్యక్తి రవన్న అని అయన గెలువునకు ప్రతీ ఒక్కరం పని చేసి గెలిపించి అధిష్టాన వర్గానికి గిఫ్ట్ గా ఇద్దామని పిలువునిచ్చారు. ఐటి హాబ్ లో గులాబీ జెండా ఎగరాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృాఎష్ణ ముదిరాజ్ , రంగారెడ్డి జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ నీరుడి సురేష్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చారి , చెట్టి మహేందర్ గౌడ్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు నరేందర్ ముదిరాజ్, డివిజన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ శంలేట్ విజయ్ రాజు , గచ్చిబౌలి డివిజన్ జనరల్ సెక్రటరీ సురేంద్ర ముదిరాజ్, గచ్చిబౌలి డివిజన్ కోశాధికారి సతీష్ గౌడ్ , గచ్చిబౌలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ ముదిరాజ్, దయాకర్ తిరుపతి ,గచ్చిబౌలి డివిజన్ ఐటీ సెల్ కన్వీనర్ రాఘువేంద్ర, బీజేవైఎం శివ గౌడ్, సీనియర్ నాయకులు నరేందర్ యాదవ్, కృాష్ణ యాదవ్ బస్తి వాసులు ,స్థానిక నేతలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఆశీర్వదించండి.. ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**● ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా ● జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**



అల్లాపూర్, మేజర్న్యూస్, కూకట్పల్లి ఎమ్మెల్యేగా ప్రజలు ఆశీర్వదించి ఓటు వేయాలని, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రజలను కోరారు. శుక్రవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్నగర్, గాయత్రీనగర్, తులసినగర్, శ్రీ వివేకానంద నగర్, అల్లాపూర్ పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్జిల్లా బీజేపీ అధ్యక్షుడు హరీష్రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, అల్లాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పులిగోల్ల శ్రీ లక్ష్మి యాదవ్, భారతీయ జనతా పార్టీ - జనసేన మిత్రపక్షాల ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు దించాలని, అభివృద్ధి చేసే జనసేన పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. గెలుపే లక్ష్యంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో బిజెపి, జనసేన కార్యకర్తలు కలిసి భారీ జన సందోహం మధ్య అల్లాపూర్ డివిజన్ ప్రజలు స్వచ్ఛందంగా పాదయాత్రలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇంటింటికి ప్రచారం చేస్తూ, కరపత్రాలను పంచుతూ గాజు గ్లాస్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి కూకట్పల్లి నియోజకవర్గంలో బిజెపి బలపరిచిన జనసేన ఉమ్మడి అభ్యర్థిగా గెలిపించాలని ప్రేమ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గెలిచిన తర్వాత అల్లాపూర్ డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి స్థానిక సమస్యల పైన పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని మీ అందరికీ తెలువుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్జిల్లా బీజేపీ అధ్యక్షుడు హరీష్రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, అల్లాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పులిగోల్ల శ్రీ లక్ష్మి యాదవ్, మేడ్చల్జిల్లా సెక్రటరీ పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు విజయ్కుమార్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## ఎరుకల ఆత్మగౌరవ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సూరారం డివిజన్ షాపూర్ నగర్ ఎంజెఎస్ గార్డెన్స్ తెలంగాణ ఎరుకల సంఘం గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఎరుకల ఆత్మగౌరవ సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద హాజరయ్యారు. అనంతరం ఎరుకల సంఘం సభ్యులు ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం కేసిఆర్ పాలనా కొనసాగిస్తున్నారని అన్నారు. వారి పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక ప్రగతి సాగిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో కూడా ఎరుకల కులస్థుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించనున్నామన్నారు. ఎరుకల అభివృాఎద్ధి కోసం 60 కోట్ల నిధులతో ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలను ముచ్చటగా మూడవ సారి ఏర్పడే ప్రభుత్వంలో ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు) రాష్ట్ర అధ్యక్షులు కూతాడి రాములు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాస్తపురం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బిజిలి ఎల్లేష్, సంఘ సభ్యులు కూతాడి రవి కుమార్, కేసారం మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హెచ్ఎంటి పోచయ్య, కేసరం నాగులు, అంగిడి నారాయణ, కూతాడి విశ్వనాథ్, మహిళా అధ్యక్షురాలు కూరాకుల శ్యామల, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపట్ల పూర్తి భరోసా-కాంగ్రెస్ అభ్యర్థి ఎం. సునీతారావు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కాంగ్రెస్ పార్టీ ఆధీష్టానం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే ఏన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను సత్వరమే అమలు చేస్తుందని, త్వరలో జరిగే అసెంబ్లీ ఏన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం గురుకే తమ విలువైన ఓటును వేసి తనను గెలిపించాలని గోషామహల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం. సునీతారావు స్థానిక ఓటర్లను కోరారు. గోషామహల్లో రెండు సార్లు రాజాసింగ్కు ఏమ్మెల్యేగా తగిన అవకాశం ఇచ్చారని,ఈసారి తనకు ఒకసారి అవకాశంఇస్తే,నియోజకవర్గం దశ,దిశలను పూర్తిగా మార్చివేస్తానని ఆమె ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు,కాంగ్రెస్పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్తోనే ముస్లిం మైనార్టీ న్యాయం

**- తవిడబోయిన గిరిబాబు**



ఉప్పల్ మేజర్ న్యూస్ : ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర రెడ్ కి మద్దతు గా రామంతాపూర్ ఇందిరా నగర్ రహ్మనియా మస్జీద్ దగ్గర తవిడబోయిన గిరిబాబు, ఎస్.కె. జహంగీర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, కాంగ్రెస్ 6 గ్యారంటీలను వారికి వివరించారు, కాంగ్రెస్ ముస్లిం డెకరేషన్ ద్వారా ముస్లింలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు, ముస్లిం మైనార్టీ కు మేలు చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరోసారి తెలిపారు, రానున్న ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ మతీన్(చోటు), షేక్ సాబేర్, బిక్షపతి చారి, నజీర్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు

# బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపిన కాపు కులాల ఐక్యవేదిక



కాప్రా,మేజర్ న్యూస్: కావు సంఘ భవనంలో, అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కావు కులాల ఐక్యవేదిక సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు సభాధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో 40వేల ఓటర్లు ఉన్నటువంటి కావులు, తమ సామాజిక వర్గానికి ఒక ఫంక్షన్ హాలు ఏర్పాటు చెయ్యాలని, రాజకీయంగా తమకు ప్రాధాన్యత కల్పించాలని, వంగవీటి మోహనరంగా రావు గారి స్ఫూర్తితో బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనకు సంపూర్ణ మద్దతిచ్చిన కావులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలువుతూ, కెసిఆర్ గారు కావుల కమ్యూనిటీ హాల్ కోసం హైటెక్ సిటీలో 7ఎకరాల స్థలాన్ని కేటాయించారని గుర్తుచేశారు. కావులకు రాజకీయంగా ప్రాధాన్యత ఉంటుందని హామీనిచ్చారు. తనకు టికెట్ రాగానే ఉప్పల్ నియోజకవర్గ అభివద్ధి కొరకు సీఎం కేసీఆర్ గారితో మాట్లాడి 40 కోట్ల నిధులు మంజూరు చేపించానని, ఉప్పల్ నియోజకవర్గానికి 100పడకల ఆసుపత్రి తీసుకొచ్చానన్నారు. తన దృాఎష్టికి తీసుకొచ్చిన ఫంక్షన్ హల్ కోసం తప్పకుండా కృాఎషి చేస్తానంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ సభలో కావు నాయకులు మాట్లాడుతూ కావుల అభివృాఎద్ధి కోసం పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో మొదలైన తెలంగాణ ఉద్యమంలో, కొట్లాడి సాధించిన తెలంగాణలో నీళ్లు, నిధులు నెరవేరాయంటూ, కెసిఆర్ గారిని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తే, పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. బండారి లక్ష్మారెడ్డి గారు సౌమ్యుడంటూ, తన బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఎంతోమందికి ఉచితంగా విద్య అందిస్తూనే, ఎంతోమందికి ఆపదలో ఆదుకున్నారన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో కావులందరికీ అన్నివేళలా అండగా ఉండే బండారి లక్ష్మారెడ్డి గారి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రెటరీ దాసరి ప్రసాద్, కోశాధికారి వి.నాగు మాజీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు గారు, కావు కులాల పెద్దలు,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పి.పావని రెడ్డి, గొల్లూరి అంజయ్య, మరియు ఏ.వి.ఆర్ దత్తు, శంకర్ బాబు, నానాజీ, రామ్మోహన్, సత్యనారాయణ, శ్రీనివాస్, లక్ష్మీకాంతయ్య, నాగన్న, మధుసూదన్, లక్ష్మీనారాయణ, మురళి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ బిజెపి అభ్యర్థి సామ రంగా రెడ్డి గెలుపు తథ్యం



హయత్ నగర్ మేజర్ న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సామ రంగా రెడ్డి గెలువు కోసం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రతి రోజు డివిజన్లోని ప్రతి కాలనీలో గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్నారు నేడు డివిజన్లోని శుభోదయ కాలనీ. సత్య నగర్ . సత్య నగర్ కాలనీ. శంకర్ నగర్ కాలనీ .సిద్ధి వినాయక నగర్ కాలనీ మరియు వివిధ కలనిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ .. ఎల్బీనగర్ బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి మీ అమూల్యమైన ఓటు వేసి ప్రజా సమస్యలు సమస్యలు తెలుసుకుని ముందుండే వ్యక్తి నేను సైతం ఆపదలో ఉండే ఆదుకునే వ్యక్తి మన సామ రంగారెడ్డి మీ అమూల్యమైన ఓటు వేసి ప్రజల కోసం కొట్లాడే వ్యక్తి రేవు 30 తారీకు జరగబోయే ఎలక్షన్ భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీలోకి పంపాలని కాలనీ వాసులకు కోరారువా ఈ కార్యక్రమంలో బిజెపి మల్కాజిగిరి కన్వీనర్ బండారి భాస్కర్. ఉగాది ఎల్లప్ప. బిజెపి కార్యకర్తలు నాయకులు కాలనీ వాసులు మహిళలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం తప్పదు... రవికుమార్ యాదవ్

**వివేకనంద నగర్ డివిజన్లో భారీ సంఖ్యలో బీజేపిలో చేరిన యువత**

కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి టిఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో గుణపాఠం తప్పదని శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ--అభ్యర్థి రవి కుమార్ యాదవ్ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ లో కమలా ప్రసన్న నగర్, వెంకటేశ్వర నగర్, బాగ్ మీర్ నుండి అనేక మంది యువకులు, మహిళలు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ వారికి బీజేపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోజురోజుకీ భారతీయ జనతా పార్టీకి మంచి స్పందన లభిస్తుందని రవికుమార్ యాదవ్ తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రానికి నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృాఎద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు, మరో ప్రక్క దేశం కోసం తీసుకుంటున్న సంచలమైన నిర్ణయాలకు ఆకర్షితులై అనేకమంది పార్టీలో చేరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల ద్వంద్వ వైఖరి ప్రజలకు అర్థమైందని అన్నారు. ఈసారి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడానికి ప్రజలు ఎప్పుడో నిర్ణయించుకున్నారని తెలిపారు. అభివృాఎద్ధికి, సంక్షేమానికి ఎల్లప్పుడూ



కట్టుబడి ఉంటానని మీ ఆశీర్వాదం కావాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# సీమాంధ్రులకు రక్షణ బీఆర్ఎస్

**- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



హయత్ నగర్ మేజర్ న్యూస్:హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీ నందు స్థానిక సీమాంధ్రవాసుల ఆత్మీయ సమ్మేళనం నరహరిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షన రాజప్పనగర్ కాలనీ గ్రౌండ్ శుక్రవారం ఆత్మీయ సమ్మేళన ఎల్.బి.నగర్ భారాస పార్టీ అభ్యర్థి,స్థానిక శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సీమాంధ్ర వాసులకు రక్షణ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండదండగా ఉంటుంది అని ఉన్నారు .ఏ ఒక్కరినీ ఇబ్బందులు పెట్టకుండా వారి బాగోగులు చూసుకోవడం బిఆర్ఎస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. గతంలో సంక్రాంతి పండుగలకు పోయినప్పుడు క్షేమంగా వెళ్లి లాభంగా రండి అని మంచినీరు మరియు పూలు ఇచ్చి సాగనపడం గణిత మన కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ భారస పార్టీ ఇంచార్జి రామ్మోహన్ గౌడ్,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,రావు,తాతాలు,తోట వెంకటేశ్వర్లు,కూర్మారావు,నరసింహారావు,భాస్కర్ సాగర్,నరహరిశెట్టి మహిళా అధ్యక్షురాలు అంజలి గౌడ్. మహిళా కార్యకర్తలు. సుమంత్,జగన్ రెడ్డి,కృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి , రాగిడి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్:ఉప్పల్ నియోజకవర్గ మల్లాపూర్ డివిజన్ వివిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉప్పల్ దివ్యాంగ నాయకులు వెంకట్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉప్పల్ నియోజకవర్గ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల చైర్మన్ వాసుదేవ రెడ్డి గారు, సోమశేఖర్ రెడ్డి గారు, స్టాండింగ్ కమిటీ మెంబర్ గొల్లూరి అంజయ్య గారు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,యాదగిరి గారు, జగదీష్ గారు, నాగలక్ష్మి, అంజుమ్ పాల్గొన్నారు. దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళన ఉద్దేశించి ఉప్పల్ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర బి ఆర్ఎస్ సీనియర్ రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకు పెద్దపీట వేసి వాళ్ళను అక్కున చేర్చుకున్న రాష్ట్రం ఏదైనా ఉంది అంటే అది ఒక్క తెలంగాణ రాష్ట్రమే అని రాష్ట్రంలో ఐదు లక్షల 40 వేల మందికి దివ్యాంగ పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ప్రస్తుతం 4016 రూపాయలు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఏ రాష్ట్రంలోనైనా ఇంత పెద్ద పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది కేవలం తెలంగాణ రాష్ట్రమే అని రాబోయే ఎన్నికల తర్వాత 6016 పెంచుతానని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారు భరోసా ఇవ్వడం జరిగింది కావున దివ్యాంగుల సోదరులారా తెలంగాణ రాష్ట్రంలో రాబోయే తెలంగాణ ప్రభుత్వం కావున కారు గుర్తుకే ఓటేసి మన బండారి లక్ష్మారెడ్డి గారి నాయకత్వాన్ని బలపరచాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దివ్యాంగుల రాష్ట్ర చైర్మన్ వాసుదేవ రెడ్డి గారు దివ్యాంగుల పక్షాన బండారి లక్ష్మారెడ్డి గారి గెలువు కోసం కృాఎషి చేస్తామని తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలోదివ్యాంగ సభ్యులు, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బ్యూటీ ఎక్స్‌పో బ్రోచర్ ఆవిష్కరణ



హైదరాబాద్ మేజర్ న్యూస్: జనవరి 23 24 తేదీలలో మాదాపూర్ లోని హైటెక్స్ లో జరగనున్న మీట్ అండ్ గ్రేట్ ఈవెంట్ హైదరాబాద్ ప్రీమియర్ కాస్మెటిక్ అండ్ సెలూన్ ఎగ్జిబిషన్ బ్రోచర్ని హోటల్ తాజ్ డెక్కన్ లో ఆవిష్కరించారు ఈ ఎగ్జిబిషన్ కి ప్రముఖ మేకప్ ఆర్టిస్టులు పెద్ద పెద్ద కంపెనీ సెలూన్ యజమానులు మోడల్స్ నటి నటులు పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్ ఉమేష్ మాధ్యన్, మౌనిక మాధ్యన్, సుధా జైన్ నవీద్ కేశ్వని తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే అభివృద్ధితోనే అభివృద్ధి సాధ్యం

**బిజెపిలో చేరిన ఫిలింనగర్, దుర్గాభవని నగర్ బస్తి యువకులు**

**-ఖైరతాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; బీజేపీ తోనే అభివృాఎద్ధి సాధ్యమని ఖైరతాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రరెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్, దుర్గాభవని నగర్ బస్తి యువకులు వివిధ పార్టీలకు చెందిన వారు ఖైరతాబాద్ అసెంబ్లీ బీజేవైఎం కో-కన్వీనర్ దండుగుల శేఖర్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రరెడ్డి సమక్షంలో బిజెపి చేరారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారికీ కండువా కప్పి బీజేపీ లోకి ఆహ్వానించారు. బీజేపీ లో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షులు ఇర్గదిండ్ల కుమార్, విజయ్ ఓ వి విజయ్, శివ ప్రసాద్, అర్జున్, వెంకటేష్, బాలు,వి. కృాఎష్ణ, కేశవులు, శివ,రాజు,రమేష్ సి హెచ్ వెంకటేష్, ఒర్సు తిరుమలేశు, ఓ బాలు, బాల్ నారి, గోపాల్, పెద్దులు తదితరులు చేరారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయారు





హఫీజ్ పెట్ ,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవచేసేందుకు వచ్చిన తనని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి,భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మియపూర్ లోని మక్తమహబూబ్ పేట్, గచ్చిబౌలి డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంతో విసిగిపోయి ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 100 రోజులలో 6 పథకాలు అమలు కానున్నాయన్నారు. విద్యార్థుల జీవితాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, లక్ష ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసి కోర్టుల్లో కేసు వేసి విద్యార్థుల భవిష్యత్తు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర యువత భవిష్యత్తు మెరుగు పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ తో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి మేలు జరుగుతుందన్నారు. తన వెంట నడుస్తున్న ప్రతి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు వివిధ పార్టీల నుంచి వచ్చిన కార్యకర్తలకు రుణపడి ఉంటానని, వారికి అండగా ఉంటానని అన్నారు. అధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

# సంక్షేమం కావాలి అంటే మరోసారి కేపీ రావాలి : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అభివృఎద్ధి సంక్షేమం కావాలి అంటే మరోసారి కావాలంటే ఎమ్మెల్యే కేపీ వివేకానందును ఒక్కోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం 13,14వ డివిజన్ పరిధిలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లు ముఖ్య అతిధులుగా విచ్చేసి స్థానిక డివిజన్ కార్పొరేటర్లు రాజేశ్వరి బాల వెంగయ్య చౌదరి, ఆవుల పావని జగన్ యాదవ్ లతో కలిసి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13,14వ డివిజన్ నారాయణ రెడ్డి కాలనీలో స్థానిక కార్పొరేటర్లు ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరి, వెంగయ్య చౌదరి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద చేసిన అభివృఎద్ధిని వివరిస్తూ మరింత అభివృఎద్ధిని కొనసాగించుటకు బిఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ సునీల్ రెడ్డి, స్థానిక డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవచేయడానికి మీ ముందుకు వచ్చాను.. ఆశీర్వదించండి

## లంకాల దీపక్‌రెడ్డి



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్. గత నాలుగు సంవత్సరాలుగా ప్రజల కష్టాలు దగ్గరచూసాను, నిస్వార్థంగా తమకు సేవ చేయాలన్న తలంపుతో మొదటి సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను అక్కచెల్లెళ్ళు, అన్నాతమ్ముళ్ళు పెద్దమనస్సుతో ఆశీర్వధించి కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపీ పార్టీని అత్యంత మెజార్టీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాబోవు ఎన్నికలను పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని బంగారుమైసమ్మ గుడి వీధి, ఎల్ఆర్‌కిషోర్ స్కూల్, కార్మికనగర్ తదితర బస్తీలలో ఆయన శుక్రవారం పాదయాత్ర చేసి దేశ రక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి బీజేపి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకవచ్చిన విషయం మీ అందరికి తెలుసు ప్రధానమంత్రి మోదీ అవనీతి పాలన అందిస్తు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాల ఫలాలు తెలంగాణ ప్రజలకు చేరవేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం చెందిదని లంకాలదీపక్ రెడ్డి ప్రజల దృష్టికి తీసుకవచ్చారు. దళితబంధు, గృహలక్ష్మీ డబుల్‌బెడ్‌రూం లాంటి పథకాల ఫలాలు తమ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తప్ప కారు పార్టీ వారు నిజమైన అర్హులకు అందజేస్తున్నార ప్రశ్నించారు. ఒక్కసారి బీజేపి పార్టీకి అవకాశం ఇచ్చి చూడాలని విజ్ఞప్తి చేస్తు నిస్వార్థంగా మీకు సేవ చేయడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి కొలను సత్యనారాయణ, డివిజన్ అధ్యక్ష్యులు కనకరాజు, నేతలు రాందారి బాబు, చిన్న శ్రీను, రాజలింగం, కళ, ప్రమీల, చారి, చింటు తదితరులు పాల్గొన్నారు.

# పురానాపూల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కార్వాన్ బి.జె.పి. ఎమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.జె.పి.పార్టీ దేశాన్ని,హిందూవులను రక్షించే పార్టీఅని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కార్వాన్‌లో బి.జె.పి. పార్టీ విజయం సాధించాలంటే తప్పని సరిగ్గా కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి,తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్వాన్ బి.జె.పి. అభ్యర్థి టి. అమర్‌సింగ్ కోరారు. శుక్రవారం పురానాపూల్‌లోని పలు బస్తీల్లో ఆయన పాదయాత్రచేసి,ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి,కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను గెలిపిస్తే నియోజకవర్గంలో నెలకున్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని ఆయన స్థానికులను కోరారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. నేతలు శివయాదవ్, లక్ష్మినారాయణ,సత్యనారాయణ,దర్పల్లి నర్సింహులు,రమేష్ సంఘ సేవకుడు స్వరూప్‌కుమార్ జైస్వాల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వచ్చేది బిజెపి సర్కారే

**సర్కారు అందించే ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉంది**
**పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న అధికార పార్టీ**
**మహేశ్వరం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్**



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా శుక్రవారం సరూర్ నగర్ డివిజన్ లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృఎత ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి కరపత్రాలను అందజేసి, బిఆర్ఎస్ ప్రభుత్వ వైపాళ్యలను ప్రజలకు తెలియజేసారు. ఈ సందర్బంగా అందెల మాట్లాడుతూ ఎంఐఎం కోటాలో మంత్రి పదవి పొందిన అధికార పార్టీ మంత్రికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉందని అన్నారు. డబుల్ బెడ్రూమ్, దళిత బంధు,బీసీ బంధు,గృఎహలక్ష్మి పథకం అంటూ అన్ని రకాలుగా తెలంగాణ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కమలం గుర్తుకే ఓటువేసి, ఒకసారి తనకు ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని అందెల కోరారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ అకుల శ్రీవాణి, నాయకులు ఆరుట్ల సురేష్, ధీరజ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాణాల ప్రవీణ్, సిద్దు ముదిరాజ్, జగయ్య, బెంగారబోయిన సురేష్, జైన్ బాబు, కాటం రాజుగౌడ్, స్వరూప, కట్టెల శివ, బీజేపీ, బీజేవైఎం మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చుడిబజార్‌లోని శ్రీమహంత్ శ్రీకేమ్‌దాస్ మఠ్‌లో ఘనంగా అన్నకూట్ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జుమ్మేరాత్‌బజార్ చుడిబజార్‌లోని చారిత్రాత్మకమైన మహంత్ శ్రీకేమ్‌దాస్ మఠ్‌లో గురువారం రాత్రి అన్నకూట్ కార్యక్రమం,పూజా కార్యక్రమాలు మఠాధిపతి మన్నుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్. సీనియర్ నేత టి. ఓంప్రకాష్‌సింగ్,సంఘు సేవకుడు డా. ప్రేమ్‌ప్రకాష్ శర్మ,రాజ్‌కుమార్ అగర్వాల్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మఠ పూజారి ధరమ్‌దాస్ పాల్గొన్నారు.

## కూకటపల్లికి వరం మాధవరం.. చిట్టాల సత్తిబాబు..



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజవర్గంలో అభివృఎద్ధితో దూసుకుపోతున్న మాధవరం కృఎష్ణారావు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా చూడాలన్నదే కూకట్ పల్లి ప్రజల కోరిక అని బిఆర్ఎస్ కెపిహెచ్బి కాలనీ డివిజన్ బిజినెస్ సెల్ అధ్యక్షుడు చిట్టాల సత్తిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మాధవరం ఉండగానే ఫ్లై ఓవర్లు పార్కులు కమ్యూనిటీ భవనాలు ఎంతగానో అభివృఎద్ధి పనులు పూర్తి చేశారని అన్నారు. కూకటపల్లి నియోజకవర్గని ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళుతూ చిరు వ్యాపారులకు సైతం సమస్య ఏదైనా ఉంటే నేనున్నానంటూ పలికే వ్యక్తి మాధవరం కృఎష్ణారావు అన్నారు. ఆయనను ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుని శాసనసభకు పంపించి మంత్రిని చేసికుని కూకటపల్లిని బంగారు కూకట్ పల్లి గా మార్చుకోవడం మా లక్ష్యం అని చిట్టాల సత్తిబాబు స్పష్టం చేశారు.

## బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ సురభి రవీందర్ రావు పాదయాత్ర



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజక వర్గం పాపి రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్ గెలువును కోరుతూ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరవి రవీందర్ రావు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మహారాష్ట్ర ఎమ్మెల్యే మేఘన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో ఇంటింటికి కరపత్రాలు అందిస్తూ బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. అడుగడుగునా ప్రజలు బిజెపి కి నీరాజనాలు పడుతున్నారని తెలిపారు. తాము తప్పకుండా బిజెపి గెలువుకు కృాఎషి చేస్తామని ప్రజలు తమ మద్దతును తెలిపారు. కార్యక్రమంలో భూపాల్ రెడ్డి సాయికుమార్, శ్రీలత, పర్వతాలు యాదవ్, నరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాములు యాదవ్‌కు పూలహారం వేస్తున్న బస్తీవాసులు

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: బిజెపిని గెలిపిస్తే భగత్ సింగ్ నగర్ వాసులకు డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తామని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్ పేర్కొన్నారు. సరూర్ నగర్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ కుమార్తో కలిసి శుక్రవారం శ్రీరాములు యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ నాడు బీజేపీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేనారెడ్డి వేసిన రోడ్లు, డ్రెయినేజీ తప్పా కొత్తగా అభివృాఎద్ధి చేసింది ఏమీ లేదన్నారు. పేదలకు అందాల్సిన డబుల్ బెడ్ రూమ్స్, పెన్షన్లు, రేషన్ కార్డులు 9 ఏళ్లుగా ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఐఎం కోటాలో మంత్రి పదవి పొందిన సబితా ఇంద్రారెడ్డి కి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉందన్నారు. దళిత బంధు, బీసీ బంధు, గృాఎహలక్ష్మి పథకం అంటూ అన్ని రకాలుగా తెలంగాణ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. లోకల్ వ్యక్తిగా,మహేశ్వరం నియోజకవర్గం లో సమస్యలు తెలిసిన వ్యక్తిగా ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. బిజెపితోనే అభివృాఎద్ధి సాధ్యమవుతుందన్నారు. అవినీతి రహిత పాలన అందించేది బిజెపి మాత్రమే అని బిజెపిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆరుట్ల సురేష్, మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ రాజ్, చక్రాల వెంకటేష్, సిద్దూ ముదిరాజ్, బి.సురేష్ ముదిరాజ్, సాతెల్లి నాగరాజు, జైన్ బాబు, కట్టెల శివ, కార్తీక్, జంగయ్య, సురేష్ ముదిరాజ్, త్రివేణి పాల్గొన్నారు.ఆర్కే పురంలో...మహేశ్వరం అసెంబ్లీ అభ్యర్థి అందేల శ్రీ రాములు యాదవ్ ను గెలిపించాలని కోరుతూ ఆర్కెపురం డివిజన్



కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్ రెడ్డి, నాయకులు రాములు యాదవ్, వెంకట్ రెడ్డి, సుదర్శన్, కరుణ, షకీరా, రమేష్ గౌడ్, భవాని, శ్రీవిధ్య, శ్రీశైలం, తులసి,సతీష్ పాల్గొన్నారు.

ఫోటో నెంబర్ 05:- కొత్తపేట డివిజన్ శృాఎంగేరి కాలనీ, మోహన్ నగర్ కాలనీ, నార్త్ ఆర్బిఐ కాలనీలో ఎల్బీనగర్ బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ప్రచార కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, మంచి రాజేష్, సుందర్ నారాయణ, రింకు గౌర్, ఉపేందర్ సింగ్, రామకృాఎష్ణ పాల్గొన్నారు.

# జరిగిన అభివృద్ధి గెలుపుకు సాక్ష్యాలు

## హుడా కాంప్లెక్స్‌లో మంత్రి సబితమ్మకు మద్దతుగా ప్రచారం



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలువును కాంక్షిస్తూ మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ పరిధిలోని హుడా కాంప్లెక్స్ లో టిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం కార్యకర్తల నడుమ జోరుగా సాగింది. 42 అపార్ట్మెంట్లలో సరూర్నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు హూ డా కాంప్లెక్స్ అపార్ట్మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు స్ఫూర్తి మహిళా మండలి , అపార్ట్మెంట్ల లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలువుతూ మహేశ్వరం నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృాఎద్ధి కార్యక్రమాలను స్వయంగా ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు. రాబోయేది కెసిఆర్ ప్రభుత్వం అని అభివృాఎద్ధి కార్యక్రమాలు ఆగకుండా హుడా కాంప్లెక్స్ అభివృా ఎద్ధి చెందాలంటే సమస్యలు లేకుండా ఉండాలంటే మరొకసారి సబితా ఇంద్రారెడ్డి ని శాసన సభ్యురాలు గా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సరూర్నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనిత దయాకర్ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బేరా బాలన్న నియోజకవర్గ యువజన విభాగం మాజీ అధ్యక్షులు లోక సాని కొండల్ రెడ్డి సరూర్నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ యాదవ్, డివిజన్ మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి సీనియర్ టిఆర్ఎస్ నాయకులు ధర్పల్లి అశోక్ , కొండా గిరి గౌడ్ రాజేష్ గౌడ్ , ధరం వీర్ రెడ్డి, అనూప్ రాజా మల్లారెడ్డి నేతృాఎత్వంలో సంక్షేమ సంఘం నాయకులను కలుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పేద ప్రజల కోసం పండ్ల మార్కెట్ స్థలంలో 12 వందల పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నావని . రానున్న రోజుల్లో విక్టోరియా మెమోరియల్ హోమ్ ను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దామని,సరూర్నగర్ డివిజన్ పరిధిలోని అన్ని ఖాళీలలో సబితా ఇంద్రా రెడ్డి ప్రత్యేక చొరవతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని సరూర్నగర్ డివిజన్ ప్రజలకు అర్ధరాత్రి ఏ ఆపద వచ్చినా టిఆర్ఎస్ నాయకులుగా ముందుండి మీ అందరి సేవలో ఉంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు రిషి , జహీర్ మహమ్మద్ ,ఇస్మాయిల్ ,లోడి నరసింహ గౌడ్, ఎట్లా మహేందర్ గౌడ్ , నాగమణి ,సాలమ్మ ,పోలె సుదమా , విక్కీ దయాకర్, భాగ్యలక్ష్మి కందుల రాము లక్ష్మయ్య ,సుధా శివకుమార్,సత్తి యాదవ్ ,శ్రీనివాస్ రెడ్డి, నరేష్ నాయక్ ,సరస్వతమ్మ ,అమరావతి, రజక, కుక్కల యాది సాయి. మొగిల మల్లేష్, ఆకుల అరుణ్ ,మహేందర్ , శ్రీనివాస్ గౌడ్, కడారి రాజు యాదవ్ ,కడారి యాదయ్య యాదవ్, నారాయణ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం నిర్వహిస్తున్న ఉపేందర్ రెడ్డి, గణేష్ నేత

### లక్ష్మారెడ్డికి మద్దతుగా ముమ్మర ప్రచారం

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: సిపిఐ సరూర్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్, ఎన్టీఆర్ నగర్ లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు వున్న గణేష్ నేత, సిపిఐ మహేశ్వరం నియోజకవర్గం కొ కన్వీనర్ మారగొని ప్రవీణ్ కుమార్ గౌడ్ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు మంచిగా ఆదరిస్తున్నారని అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల అరవింద్ కుమార్, నల్లంకి ధనరాజ్ గౌడ్, ఐతరాజు రమేష్, బాతరాజు నరసింహ, జిల్లాల కృాఎష్ణ, పూజారి శ్రీను, గుణగంటి యాదయ్య గౌడ్, యాదగిరి పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్,కాప్రా సర్కిల్లోని మీర్పేట్ హౌసింగ్ బోర్డు నాలుగో డివిజన్ లో బిజెపి నుండి కాంగ్రెస్ లోకి మిద్దె గోపాల్ గౌడ్ బిజెపి అధికార ప్రతినిధి బీసీ సంఘం గ్రేట్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు, సీనియర్ బిజెపి నాయకులు ఖంపెల్లి శ్రీనివాస్ఉప్పల్ ప్రజల సంక్షేమం కోసం ఉప్పల్ నియోజకవర్గ అభివృాఎద్ధి కోసం ముందుముల పరమేశ్వర్ రెడ్డి గారి నాయకత్వం లోనే సాధ్యమని , ఉప్పల్ నియోజకవర్గంలో పరమేశ్వర్ రెడ్డి గెలువు కోసం కృాఎషి చేస్తామని తెలియజేశారు..మరి కొద్ది రోజుల్లో నాలుగో డివిజన్ నుండి బిజెపి ఖాళీ అవుతుందని అదేవిధంగా ఉప్పల్లో బిజెపి నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు ఉండబోతున్నాయని తెలియజేశారు..



కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరి గింది. ఈ కార్య క్రమంలో నగర మాజీ మేయర్ రామ్మోహన్ పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్, హెచ్ బీ డివిజన్ పరిధిలోని భక్షిగూడ కాలనీలో గడప గడప ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మరియు మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి. ప్రచారంలో భాగంగా కాలనీవాసులను చిరునవ్వుతో పలకరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రత్యేకతను ప్రజలకు వివరిస్తూ రూ.400/- లకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు 3000, ప్రతి ఇంటికీ రూ.15 లక్షల వరకు ఆరోగ్య భీమా ఇలా ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ఉన్నాయని, అభివృాఎద్ధి, సంక్షేమ పథకాలే అభ్యర్థి గెలువుకు వజ్రాయుధాలని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజల ఆదరణ, ఆశీర్వాదంతో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ నాయకులు హరినాథ్ రెడ్డి, సత్తిరెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, వెంకట్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రత్నమాల, భారతి, గంగా రెడ్డి, బాబు, సూర్యప్రకాష్ రెడ్డి మరియు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే సనత్‌నగర్ అభివృద్ధి : మంత్రి తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: సనత్ నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి అంటూ జరిగిందంటే అది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నేనని సనత్ నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం రాత్రి ఆయన సనత్‌లోని 60 ఫీట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం సౌభాగ్య నగర్ లో శ్రీ రాజ రాజేశ్వరి నగర్, సౌభాగ్య నగర్, తులసీ నగర్ వాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకంటే ముందు 40 సంవత్సరాల పాటు ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహించిన నేతలు ఎంతో ఉన్నతమైన పదవులలో ఉండి కూడా నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. 50 సంవత్సరాల లో జరగని అభివృద్ధి ని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాల లో చేశామని చెప్పారు. ఈ ప్రాంతం నుండి గెలిచి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న మర్రి చెన్నారెడ్డి ఈ ప్రాంత ప్రజలకు కనీసం త్రాగునీటిని కూడా సక్రమంగా అందించలేకపోయారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత సనత్ నగర్‌లో భారీ మంచినీటి రిజర్వాయర్‌ను నిర్మించి త్రాగునీటి సమస్య పరిష్కరించామని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో ఎంతో అధ్వాన్నంగా ఉన్న రోడ్లను అభివృద్ధి చేశామని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చామని వివరించారు. అదేవిధంగా సొంత ఇల్లు లేని పేదల సొంత ఇంటి కలను నెరవేర్చాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల మేరకు అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇప్పటి వరకు పరిధిలో 70 వేల ఇండ్లను పంపిణీ చేయడం జరిగిందని, మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరో లక్ష ఇండ్లను నిర్మిస్తామని చెప్పారు. పేదింటి ఆడపడుచు పెండ్లికి లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఇవే కాకుండా నియోజకవర్గ ప్రజలకు తాను అన్నివేళలా అన్ని విధాలుగా అండగా ఉంటూ వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కరోనా సమయంలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి పేద కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేసి అండగా నిలిచిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. నిత్యం ప్రజల మధ్యనే ఉండే తనకు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల పై పూర్తిస్థాయి అవగాహన ఉందన్నారు. ప్రతిపక్ష అభ్యర్థులలో ఒకరు గతంలో గెలిచినా ఎన్నికల అనంతరం ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదని, అభివృద్ధి, ప్రజా సమస్యలను పట్టించుకోలేదని, ప్రజలు ఈ ఎన్నికలలో కూడా ఓడిస్తారని చెప్పారు. ఇంకో అభ్యర్థి స్థానికేతరురాలని, ఆమెకు నియోజకవర్గ ప్రజల సమస్యలపై కనీస అవగాహన కూడా లేదన్నారు. తనను తప్పకుండా లక్ష మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తన గెలువు కోసం ఎంతో శ్రమిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, బస్తీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, రాంమోహన్ చారి, ఆంజనేయులు, ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

# కొలన్ హన్మంత్ రెడ్డి మద్దతుగా విస్కృత ప్రచారం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి మద్దతుగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రతిరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న ప్రతి డివిజన్లో పాదయాత్ర చేస్తూ పార్టీ ఆఫీసులను ప్రారంభిస్తూ కార్యకర్తల్లో చైతన్యం నింపుతూ ప్రచారంలో కొనసాగుతున్నారు. అనంతరం నియోజకవర్గంలో ఉన్న డివిజన్ 31,32,33,10, రాజీవ్ గృహకల్పలో ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో డివిజన్లలో ఎన్నో కాలనీలలో ఉన్న ప్రజలు భారీ సంఖ్యలో పార్టీలోకి జాయిన్ అయ్యారు. ఆ జనసముద్రం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అర్థమవుతుందని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ విధంగా రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి అభిమానులు చేరికలతో నిండి పొంగి పొరులుతుందన్నారు. ఆ జన సమూహాన్ని చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందే విజయం సాధించినట్టుగా కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్, ప్రవీణ్ రెడ్డి, మహిపాల్, సత్తి రెడ్డి, జూలకంటి లక్ష్మారెడ్డి, మధుసూదన్ రెడ్డి,



క్రాంతి, ఎస్ కుమార్ యాదవ్, ప్రేమ్ కుమార్, కెఎస్ఆర్ టీమ్ మెంబెర్స్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో గాంధీని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

### మియాపూర్‌లో కార్పొరేటర్ ఉప్పలపాటి ఇంటింటి ప్రచారం



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగమపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ మియాపూర్ డివిజన్ నుంచి అ త్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రావారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎన్క్లేవ్,నీలిమ గ్రీన్స్ కాలనీ, రాధ మాధవ్ అపార్ట్మెంట్స్ లలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృా ఎద్ధి సంక్షేమ పథకాల కర పత్రాలను అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,శ్రేయ భిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలువు ఖాయమని డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శుక్రావారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి కి చెందిన మహిళలు శేరిలింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారిని సాదరంగా కార్పొరేటర్ గారు గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు.సీఎం కేసీఆర్ పథ కాలు దేశానికే ఆదర్శంగా ఉంచాయన్నారు. వారితో పాటుగా డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, కటిక రాంచందర్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, దివాకర్ రెడ్డి, రవి కిరణ్ ఉన్నారు. చేరినవారు వనజ, ముత్యాలు, వేదవతి, అనిత, హరిత, స్రవంతి, రాజమణి, నీలమ్మ, లావణ్య, వసంత, నిర్మల, వరలక్ష్మి, సబిత తదితరులు ఉన్నారు.

## సామకు మద్దతుగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి విస్తృత ప్రచారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు బిఎన్‌రెడ్డినగర్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ కాలనీలలో ఎక్కడికి వెళ్ళిని ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తుందని ప్రజల మద్దతుతో ఎల్బీనగర్‌లో బిజెపి జెండా ఎగుర వేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, బొమ్మ రఘురామ్‌నేత, శంకరయ్యగౌడ్, విష్ణువర్ధన్‌రావు, శరత్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, ఆదిలక్ష్మి, సంతోషి, సౌమ్య, వనజ, జ్యోతి, జైపాల్‌రెడ్డి, రవిశంకర్, శ్రీధర్‌రావు, చందు, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో న్యాయవాదులది కీలక పాత్ర

-న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకువస్తాం -ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదుల ఫ్రెండ్లీ మీట్ కార్యక్రమం శుక్రవారం వనస్థలిపురంలో జరగింది. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కి గౌడ్ హాజరైయ్యారు. దాదాపు 4 వందల మంది న్యాయవాదులు స్వచ్ఛందంగా పాల్గొని తమ సమస్యలను యాష్కి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన న్యాయవాదులకు న్యాయవాద రక్షణ చట్టం తీసుకోస్తాం అన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హై కోర్టు కాలనీలో సీమాంధ్రుల ఆత్మీయ సమ్మేళనం

### దేవిరెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన సీమాంధ్రులు



వనసస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని వనస్థలిపురం హైకోర్టు కాలనీలో గురువారం రాత్రి సీమాంధ్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున పాల్గొన్న సీమాంధ్రులు అభివృద్ధి ప్రధాత దేవిరెడ్డి సుధీర్ రె డ్డికే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలకు భిన్నంగా వనస్థలిపురం పరిసర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పార్కులు, ప్లే గ్రౌండ్స్, స్విమ్మింగ్ పూల్స్ నిర్మించి ప్రజా సంక్షేమమే ధ్యేయమని నిరూపించుకున్న నిజమైన ప్రజా సేవకుడు దేవిరెడ్డికి మద్దతు ప్రకటించడం ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సీమాంధ్రులకు రక్షణ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల వారి అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తు ముందుకు సాగుతున్నానని, ప్రజా సంక్షేమం కోసం ఎల్బీనగర్ సమాగ్రాభివృద్ధి కోసం తనకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ బీఆర్ఎస్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, తోట వెంకటేశ్వర్లు, కూర్మారావు, నర్సింహ్మారావు, భాస్కర్‌సాగర్, నరహరివెట్టి సుమంత్, జగన్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఆస్తులు కాపాడుకోవడానికే పార్టీ మారిన సుధీర్ రెడ్డి

**-పార్టీ ఫిరాయింపుదారుడిని ఓడించే బాధ్యత అధిష్టానం నాకు అప్పగించింది**

**-ఎల్బీనగర్ కు కాంగ్రెస్ పార్టీ ఋణపడి ఉంది -కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా**

**- ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా**

**- ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్**





దిల్ సుఖ్ నగర్, మేజర్ న్యూస్ :తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసి అక్రమ ఆస్తులు కాపాడుకునేందుకు సుధీర్ రెడ్డి అధికార పార్టీ లోకి మారాడు.కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా, పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడంతో పాటు ఫిరాయింపుదారుడికి బుద్ధి చెప్పే బాధ్యత అధిష్టానం నాపై ఉంచిందని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ తెలిపారు. కొత్తపేట డివిజన్లో లింగాల కిషోర్ ఆధ్వర్యంలో శివగంగ కాలనీ, శ్రీనివాస కాలనీ వాసులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . కాలనీవాసులు ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించి వారి సమస్యలని పరిష్కరిస్తానని చెప్పారు. ఎల్బీనగర్ గడ్డ కాంగ్రెస్ అడ్డ, ఇక్కడ ప్రజలు చైతన్యవంతులు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో విజయాలు అందించిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ రుణపడి ఉంది. మీ ఆశీర్వాదంతో గెలిచి నియోజకవర్గానికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ, ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా మీ పిల్లల భవిష్యత్తుకు విదేశీ విద్య ద్వారా, ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాల ద్వారా సొంత ఖర్చులతో ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇస్తున్నాను అన్నారు. లోకల్ నాన్ లోకల్ అనే తేడా లేకుండా సబ్బండ వర్గాల, సంయుక్త అభివృాఎద్ధికి కృాఎషి చేస్తానని మాటిస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా కర్ణాటక మంత్రి మధు బంగారప్ప హాజరయ్యారు. వీరితోపాటు వజీర్ ప్రకాష్ గౌడ్, వుష్పలత, చిన్న గౌడ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఎగరనున్న కాంగ్రెస్ జెండా

- ఎస్ పిఆర్ హిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం
- జూబ్లీహిల్స్‌లో ఊపందుకున్న కాంగ్రెస్ పార్టీ
- భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు
- ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న మహిళలు
- ప్రచారంలో పాల్గొన్న సిఎన్ రెడ్డి, భవాని శంకర్



హైదరాబాద్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని స్థానిక నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగానే జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ తరువున హైదరాబాద్ నగర కాంగ్రెస్ సీనియర్ నాయకులు,రహమ్మాత్ నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ భవాని శంకర్, కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి శుక్రవారం ఎస్ పిఆర్ హిల్స్ లోని పలు బస్తీలలో ప్రచారం నిర్వహించారు. నాయకులకు మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. రాజీవ్ గాంధీ నగర్ బస్తీ అధ్యక్షుడు శాంత కుమార్ నేతృత్వంలో దాదావు 200 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికీ కాంగ్రెస్ కండువా కప్పి స్వాగతం పలికారు. పలు వీధుల్లో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో నృాఎత్యం చేస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ నగర్ఆ,రోగ్య నగర్ బస్తీల్లో నిర్వహించిన ప్రచారానికి స్థానికుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి , నగర కాంగ్రెస్ నాయకుడు భవాని శంకర్, రాజీవ్ గాంధీ నగర్ అధ్యక్షుడు శాంత కుమార్, ఆరోగ్య నగర అధ్యక్షుడు రవీందర్ రెడ్డి తోపాటు డివిజన్ నాయకులు నాగరాజు, లక్ష్మణ్, సుందర్ కేశవులు, అడివయ్య, జాఫర్ హుస్సేన్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ డివిజన్‌లో విజయ రెడ్డి ప్రచారం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్; ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖైరతాబాద్ డివిజన్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రెడ్డి ఖైరతాబాద్ డివిజన్ లోని బి జె అర్ నగర్, బుడగ జంగం బస్తి, బస్తీలలో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ వాగ్దానాల గురించి ప్రచారం చేశారు అదేవిధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను డబుల్ బెడ్రూమ్ ఇస్తా అని దళిత బంధు పథకం అందరికీ ఇస్తామని, వృాఎద్దులకు పింఛన్లు పేదవాళ్లకు రేషన్ కార్డులు ఇస్తాము వాళ్ళ కార్యకర్తలకు ఇచ్చి అందర్నీ మోసం చేశారని ప్రజలకు వివరిస్తూ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వము ఎందుకు రావాలి అని తెలియజేస్తూ ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బస్తివాసులు పాల్గొన్నారు

## పెరుగుతున్న ప్రజాదరణకు బీఆర్ఎస్ కార్యకర్తల కృషి కారణం -డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి ఏర్పాటు కావడం ఖాయమని, సికింద్రాబాద్‌లో తాము హ్యాట్రిక్ సాధించడం తథ్యమని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. శుక్రవారం సీతాఫలమండిలో సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన సీతాఫలమండి, మెట్టుగూడ, బౌద్ధనగర్ డివిజన్ల బీఆరఎస్ ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి నిరంతరం శ్రమించామని, కొన్ని పార్టీలు కేవలం ఎన్నికల సందర్భాల్లో మాత్రమే ప్రజల వద్దకు వస్తున్నాయని అన్నారు. పార్టీ కార్యకర్తల శ్రమ కారణంగా సికింద్రాబాద్ ప్రాంతానికి తెలంగాణ రాష్ట్రంలో మంచి గుర్తింపు వస్తోందని అన్నారు. గతంలో కూడా సికింద్రాబాద్ నియోజకవర్గం తమ పార్టీకి అందించిందని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.



## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు

**మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కాలేరు సమక్షంలో చేరిన ప్రముఖులు**



అంబర్‌పేట,మేజర్‌న్యూస్ః బీఆర్ఎస్ పార్టీకి రోజురోజుకీ ప్రజాధరణ పెరుగుతోందని మంత్రి హరీష్ రావు తెలిపారు. శుక్రవారం మంత్రి హరీష్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సమక్షంలో మాజీ బిజెపి కార్పొరేటర్ , బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ వనం రమేష్, వనం మాలతి, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం ప్రెసిడెంట్ మరియు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా సెక్రెటరీ కత్తుల సుదర్శన్ బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు వారికిపార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## కాంగ్రెస్‌కే ప్రజాబలంః డా. సి.రోహిన్ రెడ్డి



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః అంబర్‌పేట నియోజకర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు ప్రజాబలం పెరుగుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సి.రోహిన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ఎం సి హెచ్ క్వార్టర్స్, అనంత రామ్ నగర్ కాలనీ , అంబర్ పేట్ మెయిన్ రోడ్ డా. సి. రోహిన్ రెడ్డి గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు హామీలను వివరించారు. అనంతరం మాట్లాడుతూ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ కుటుంబం చేతిలో బందీ అయిందని మండిపడ్డారు. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యూఐ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి : కృష్ణాయాదవ్



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి అని మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సి.కృష్ణా యాదవ్ తెలిపారు. శుక్రవారం గోల్నాక డివిజన్లోని డిమార్ట్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి వూలమాలలు సమర్పించిన అనంతరం ఆయన పాదయాత్రను ప్రారంభించారు బాగ్అంబర్పేట్ డివిజన్లోని అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి ప్రారంభమై శ్రీనివాస్ నగర్, నందరాజు నగర్ ,పాముల బస్తి, సీఈ కాలనీ ,నందనవనం కాలనీ, శారద నగర్ ,సాయి బాబా నగర్, సంజీవ్ నగర్ ,,సీఈ కాలనీ పార్ట్ వన్, శ్రీనివాస్ నగర్ లలో బిజెపి శ్రేణులతో, సీనియర్ నాయకులు...వివిధ మోర్చాఅధ్యక్షులు మరియు కన్వీనర్లు పాదయాత్రలో పాల్గొనడం జరిగింది...ఈ ప్రచార కార్యక్రమంలోహైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా,,గౌతమ్ రావు, తవిటి వెంకటేశ్ ముదిరాజ్, కృష్ణా గౌడ్,అజయ్ కుమార్,డివిజన్ అధ్యక్షులు ,చుక్క జగన్ ,దత్తు ముదిరాజ్ గోవర్ధన్ రెడ్డి , రాజేందర్, టి వెంకటేష్ ,హేమంత్ కుమార్ ,పరమేష్ యాదవ్ ,ఎడెల్లి భాస్కర్, కోడూరి సురేష్ ,,,సునంద కవిత ,వరలక్ష్మి ,కనక లక్ష్మి ,సుగుణ తదితరులు పాల్గొని ఎన్నికల ప్రచార పాదయాత్రను విజయవంతం చేశారు.

# సీఎం కేసీఆర్ కార్మికపక్షపాతి

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్తోనే కార్మికులకు ధీమా అని, తరతమ భేదం లేకుండా మన కార్మికులకే కాదు, ఇతర రాష్ట్రాల కార్మికులకు ఉపాధి కల్పిస్తూ వారిని అక్కున చేర్చుకొని కార్మికపక్షపాతి అయ్యారని ఎమ్మెల్యే కేపీ వివేకానందని పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సూపర్ మాక్స్ కంపెనీ ఉద్యోగులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదకపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఉద్యోగులకు న్యాయం చేస్తామంటూ మంత్రి కేటీఆర్ చేసిన ప్రకటన పట్ల కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క కార్మికుడికి కూడా అన్యాయం జరగనివ్వమని, ఎందుకంటే సీఎం కేసీఆర్ కార్మికపక్షపాతి అని అన్నారు. ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత కార్మికులతో ఉండేది బిఆర్ఎస్ పార్టీయే తప్పా కుత్బుల్లాపూర్ లో అధరణ లేని బీజేపీ, కాంగ్రెస్ లు కాదన్నారు. ఎన్నికల సమయంలో పగటి వేషగాళ్లలా వచ్చి ఎన్నికలు ముగిసిన తర్వాత కనిపించని ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలకు మోసపోకుండా తమ భవిష్యత్తుకు భరోసానిచ్చే బిఆర్ఎస్ పార్టీని మరోసారి ఆదరించి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయని అందించాలని కోరారు. అనంతరం సూపర్ మాక్స్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఏళ్ళ తరబడి పరిశ్రమలో పనిచేస్తూ బతుకుదెరువును ఏడుస్తున్న మా బ్రతుకులను కంపెనీ యాజమాన్యం చిన్నాభిన్నం చేస్తూ, ఉన్న ఫలానా ఉద్యోగులను తొలగించడంతో రోడ్డున పడ్డామని మా ఆవేదనను గుర్తించి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానందల ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ ని కలిసి మా గోడును వెళ్లబుచ్చామన్నారు. మా బాధలపై మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించి గురువారం ఉద్యోగులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని సూపర్ మాక్స్ కంపెనీ ఉద్యోగులు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ మ్యాక్స్ కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ఆశీర్వదించి.... అధిక మెజార్టీతో గెలిపించండి

## మాదాపూర్లో ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ ఇంటింటి ప్రచారం



మాదాపూర్,మేజర్ న్యూస్ : అహర్నిషలు కష్టపడి ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృాఎద్ధి చేస్తున్నారని, ఆయనకు మనందరం మద్దతు తెలపాలని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ చంద్రనాయక్ తండా,సర్వే ఆ ప్ ఇండియా, అయ్యప్ప సొసైటీ, సాయి నగర్, మెగా హిల్స్, హరిజన బస్తీ,సాయి నగర్ తండా, అరుణోదయ కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృాఎద్ధి జరిగిందన్నారు. జరిగిన అభివృాఎద్ధి, సంక్షేమంతో ప్రజలు తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తున్నదని అన్నారు. మరోసారి ఆశీర్వదించండి మరింత అభివృాఎద్ధి చేస్తానని గాంధీ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, శ్రేయభిలాషులు ,తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అభ్యర్థి 'ముఠాగోపాల్'కు దివ్యాంగుల సంపూర్ణ మద్దతు



ముషీరాబాద్,మేజర్న్యూస్ : దివ్యాంగుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని ఎమ్మెల్యే , ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్ పేర్కొన్నారు. ముషీరాబాద్ కాశివ్ ఫంక్షన్ హాల్ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. అన్ని ప్రభుత్వ పథకాల్లో దివ్యాంగులకు న్యాయం చేసామని, రానున్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో మరింత మందికి లబ్దిచేకూరేలా చూస్తామని ఎమ్మెల్యే ముఠాగోపాల్ పేర్కొన్నారు. ముషీరాబాద్ నియోజక వర్గంలో 7వేలకుపైగా దివ్యాంగ కుటుంబాలు ఉన్నాయని సుమారు 25వేలకు పైగా ఓట్లను ప్రభావితం చేసే స్థితిలో దివ్యాంగులు ఉన్నారని దివ్యాంగ నేతలు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్ కే దివ్యాంగుల పూర్తి మద్దతు ఉంటుందని దివ్యాంగనేతలు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకోసం ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం ఏ రాష్ట్రంలోని విధంగా ఇస్తుందని, డబుల్ బెడ్రూముల్లో కూడా దివ్యాంగులకు ప్రభుత్వం 5శాతం రిజర్వేషన్ కెటాయించడం గొప్పవిష యమని నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత ముఠాజయసింహ, మీడియా ఇన్చార్జ్ ఎం .ప్రభాకర్, ఎం.పద్మాప్రభాకర్,పులిగిళ్ళ శ్రీధరాచారి, దివ్యాంగనేతలు-తుడుం రాజేందర్, శబరీచావ్లా,కత్తుల యాకయ్య,బాణోతు హనుమా నాయక్,పులికంటి సైదులు,బానోతు భాస్కర్, సుధాకర్,డి.ధనమ్మ,మార్తి పవన్,శ్రీనివాస్, మల్లికార్జున్లు పాల్గొన్నారు.

## హయత్ నగర్ భక్షి మసీదును మరింత సుందరంగా తీర్చిదిద్దాం

- భారాసా అభ్యర్థి సుధీర్ రెడ్డి
- మసీద్ లో ముస్లిం మత పెద్దలను కలిసిన సుధీర్ రెడ్డి
- మరొక టూరిస్ట్ ప్రాంతంగా రూప కల్పన చెందుతుంది



హయత్ నగర్ మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హయత్ భక్షి మసీదును ఎల్.బి.నగర్ నియోజకవర్గం బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం .సందర్శించి ముస్లిం మత పెద్దలను కలిసి వచ్చే ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీకి మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరడం ఈ కార్యక్రమంలో దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తన హయాంలో మూడు కోట్ల రూపాయలతో హయత్ బక్షి మసీదును అభివృాఎద్ధి చేయడం జరిగిందని ఈ మసీద్ ను మరింత అభివృాఎద్ధి చేసి రామోజీ ఫిల్మ్ సిటీకి పోయే టూరిస్టులందరు ప్రతిఒక్కరు ఈ మసీద్ ను చూసిపోయే విదంగా ఒక టూరిజం ప్రాంతంగా మార్చుతామని సుదీర్ రెడ్డి హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు మరోసారి బీఆర్ ఎస్ పార్టీని గెలిపించి కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వారు సుధీర్ రెడ్డి సంపూర్ణ మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల తర్వాత మరో మూడు కోట్ల రూపాయలతో మసీదును మరింత అభివృాఎద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఈ మసీదుకు మంత్రి శ్రీనివాస్ గౌడ్,వట్టి వసంత్ కుమార్,గీతా రెడ్డి వచ్చి ఈ మసీద్ ను సందర్శించడం జరిగిందన్నారు. ఈ మసీదు చార్మినార్ రూపం లా కనపడుతుందని ఈ మసీదును మరింత అభివృాఎద్ధి చేసే విధంగా బాధ్యత తీసుకుంటామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,భాస్కర్ సాగర్,మల్లీశ్వరి రెడ్డి,మల్లేష్ ముదిరాజ్ మధు. సలీం,హాలీం,సయ్యద్,అమీర్,రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## చామకూర మహేందర్రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్లో చేరిన జైశ్రీరాంనగర్ కాలనీవాసులు



జవహర్ నగర్, మేజర్న్యూస్ః బీఆర్ఎస్లో ప్రతి ఒక్కరికి అధిక ప్రాధాన్యత ఉందని బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని 20 వ డివిజన్లోని జైశ్రీరాంనగర్ కాలనికి చెందిన కాలనీవాసులు అందరూ ఇంచార్జి చామకూర మహేందర్రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్లో చేరారు. ఈసందర్భంగా కాలని వాసులకు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సేవాతత్పరులందరికి బీఆర్ఎస్లో సముచిత స్థానం ఉంటుందన్నారు. అందరూ సమిష్టిగా జవహర్నగర్ కార్పోరేషన్ను సుందరపట్టణంగా తీర్చిదిద్దిన మంత్రి చామకూర మల్లారెడ్డిని రెండో సారి గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, మంత్రి మల్లారెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్శితులై పార్టీలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్లో చేరుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్తోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని, ప్రతి వాడ అభివృద్ధి చెందుతుందని పేర్కోన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మల్లన్న భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పోరేటర్ కుతాడి సాయి, ఎడ్ల శ్రీనివాస్రెడ్డి, పార్టీ అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్, నాయకులు డాక్టర్ రాజు, శ్రీమాన్, శ్రీనాధ్, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గోన్నారు.

# అందరి వాడిని ఆశీర్వదించండి

- లైన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవలు చేశాను
- ప్రజా సేవకు అంకితమై రాజకీయాల్లోకి వచ్చాను
- బిజెపి, జనసేన లు కలిపి అధికారంలోకి వస్తాయి
- పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో యువత కలిసి వస్తోంది
- ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తోంది
- తెలుగుదేశం మద్దతు కోసం పార్టీ అగ్ర నేతలు మాట్లాడుతున్నారు
- అవినీతిపరుల భరతం పడతాం
- ప్రజలకు మేలైన సౌకర్యాలు కల్పిస్తాం




కె పి హెచ్ కాలనీ, మేజర్ న్యూస్: అందరిని వాడిని తనను రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గెలిపించాలని బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను గత 30 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉన్నానని లైన్స్ క్లబ్ ద్వారా ట్రస్టు ద్వారా ఎంతో మంది నిరుపేదలకు సేవలు అందించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జనసేన పొత్తుతో పోటీ చేస్తున్నట్లు తాను కూకట్ పల్లి నియోజకవర్గం నుండి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. యువత కోసం పవన్ కళ్యాణ్ రాజకీయ పార్టీ స్థాపించారని ఆ రాజకీయ పార్టీ తరఫున తాను పోటీ చేస్తున్నందుకు అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో జనసేన తెలుగుదేశం పార్టీ పొత్తు ఉన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో జనసేన పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ మద్దతు కూడగట్టేందుకు తమ పార్టీ అగ్రనేతలు మాట్లాడుతున్నారని త్వరలోనే తెలుగుదేశం పార్టీ తమకు మద్దతు తెలుపుతుందన్న వార్త ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలు శృతి మీరాయని భవిష్యత్తులో తెలంగాణలో బిజెపి జనసేన అభ్యర్థులు విజయం సాధించి అధికారంలోకి వస్తామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక అవినీతిని బయటకు తీసి ప్రజల ముందు పెడతామని ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రముఖ సినీ నటులు ములుకుంట్ల సాగర్, గ్రేటర్ హైదరాబాద్ జనసేన పార్టీ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, జనసేన నాయకులు మండలి దయాకర్ కొల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి

- గాంధీకి మద్దతు తెలిపిన వివేకానంద నగర్ కాలనీ వాసులు
- శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం
- వివేకానంద నగర్ కాలనీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న
- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాజీ కార్పొరేటర్ మాధవర రంగరావు తో కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు ప్రభుత్వ విప్ గాంధీకే ఉంటుంది అని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం అని తెలిపారు. ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ కానుకగా ఇస్తాం అని ముక్తకంఠంతో పిలువునిచ్చారు. మేము అంతా ఐక్యం గా ఉండి బీఆర్ఎస్ పార్టీ విధివిధానాలకు కట్టుబడి ఉంటాం అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గారి గెలువు కోసం కృషి చేస్తాం అని తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇస్తోందన్నారు. మ్యానిఫెస్టోతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రజలెవరూ కాంగ్రెస్ ను నమ్మొద్దని సూచించారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన కేసీఆర్ ప్రభుత్వమే తెలంగాణలో మరోసారి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నీళ్ల కష్టాలు తీర్చాడు.. రోడ్లు లేక నాడు ఎంతో ఇబ్బందులు పడ్డామ్ని, నేడు డబుల్ రోడ్లు కనిపిస్తున్నాయన్నారు. తెలంగాణకు తొలి సీఎం కేసీఆర్, దక్షిణ భారతదేశంలో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అన్నారు.నాడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అంటే.. నేడు పోదాం పద సర్కారు దవాఖాన అంటున్నారన్నారు. ఈసారి కారు గెలవగానే సన్నబియ్యం, పాత బియ్యం ఇవ్వబోతున్నామన్నారు. సిలిండర్ ధరలు పెంచిన బీజేపీ వాళ్ళని ప్రశ్నించాలన్నారు. రూ.400 లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వబోతున్నామన్నారు. రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత భీమా, అరోగ్య శ్రీ కింద రూ.15 లక్షల దాకా వైద్యం, సౌభాగ్య లక్ష్మి రూ.3000 ఇవ్వబోతున్నామ్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. ఒకటో, రెండో సీట్లు వస్తాయన్నారు. బూతులు మాట్లాడే వారికి పోలింగ్ బూతుల్లోనే బుద్ది చెప్పాలన్నారు. నియోజకవర్గ మరింత అభివృద్ధి కావాలంటే ఆశీర్వదించి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్. పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి

## -కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సి.ఎం. కె.సి.ఆర్. ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు దేశ ప్రజలుసైతం తెలంగాణ రాష్ట్రంవైపు చూస్తున్నారని,రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ప్రగతిపథంలోకి తీసుకువచ్చిన ఘనత కేవలం సి.ఎం. కె.సి.ఆర్.కే దక్కిందని,వచ్చే ఏన్నికల్లో బి.ఆర్.ఎస్.పార్టీకే ఓటువేసి,తనను గెలిపించి, సి.ఎం. కె.సి.ఆర్. హ్యాట్రిక్ రికార్డును సాధించేందుకు పూర్తి మద్ధతు ఇవ్వాలని బి.ఆర్.ఎస్. పార్టీ కార్వాన్ ఏమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ స్థానిక ప్రజలను అభ్యర్థించారు. శుక్రవారం ఆయన నియోజకవర్గంలోని పలు బస్తీల్లో పాదయాత్ర చేసి,స్థానిక ఓటర్లనుకల్సి బి.ఆర్.ఎస్.పార్టీకి ఓటువేస్తే,ప్రజలకు కలిగే లాభాల గురించి ఓటర్లకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. పార్టీ నేత తూంకుంట అరుణ్‌కుమార్,మిత్ర అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ పరీక్షలకు ఈ నెల 18 లోపు ఫీజు చెల్లించాలి

చార్మినార్, మేజర్ న్యూస్: బ్యాక్ లాగ్ విద్యార్థుల కోసం డాక్టర్ బీఆర్అం బేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ డిగ్రీ పరీక్షా ఫీజును ఆన్లైన్ చెల్లించేందుకు ఈ నెల 18న తుది గడువుగా పెట్టింది. ఈ విషయాన్ని బేగంపేటలోని మహిళా డిగ్రీ కళాశాలలోని అం బేద్కర్ వర్శిటీ సెంటర్ కో-ఆర్డినేటర్ మారోజు రామాచారి ఒక ప్రకటనలో తెలియజేశారు. 2016, అం తకముందు బ్యాచ్లకు చెందిన బీఏ, బీకామ్, బీఎస్సీ బ్యాగ్ల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థు లకు డిసెంబర్ 9 నుంచి 12 వరకు, ద్వితీయ సంవ త్సరం విద్యార్థులకు డిసెంబర్ 9 నుంచి 14 వరకు, తృతీయ సంవత్సరం విద్యార్థులకు డిసెంబర్ 16 నుం చి 21 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు.

## మెహిదీపట్నం డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్. నాంపల్లి అభ్యర్థి సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి బి.ఆర్.ఎస్. అభ్యర్థి సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ శుక్రవారం మధ్యాహ్నం మెహిదీపట్నం డివిజన్ అధ్యక్షులు మెట్టు నట్‌రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని అయోధ్యనగర్ ఆలయం,అంబేద్కర్‌నగర్ బస్తీల్లో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ స్థానిక ప్రజలనుకల్సి త్వరలో జరిగే అసెంబ్లీ ఏన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నేతలు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో అధికారులు బాధ్యతాయుతంగా ఏలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలి

### -జిల్లా ఉప ఏన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రిసైడింగ్ అధికారులు,సహాయక ప్రిసైడింగ్ అధికారులు ఏన్నికల నిర్వహణలో బాధ్యతాయుతంగా ఏలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలని హైదరాబాద్ జిల్లా ఉప ఏన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలోని ఆడిటోరియంలో నాంపల్లి నియోజకవర్గం పి.ఓ.,ఏ.పి.ఓ.లకోసం ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏన్నికల నియామావళిని తు.చ. తప్పకుండా పాటించాలని,ఏన్నికలలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి మీరే తగిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. పి.ఓ.లు,ఏ.పి.ఓ.లు,డి.ఆర్.సి.లనుంచి ఏన్నికల సామాగ్రి అయిన ఓటింగ్ యంత్రాలు,స్టేషనరి,పోస్టల్ బ్యాలెట్స్ తీసుకున్న దగ్గరనుంచి మరుసటి రోజువరకు ఏన్నికలు పూర్తిఅయిన ఈ.వి.ఎం.లను డి.ఆర్.సి.లకు చేర్చేవరకు మీరే బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఏన్నికల ముందు రోజు పోలింగ్ కేంద్రంలో ఈ.వి.ఏం.ల ఏర్పాటుకు,పోలింగ్ అధికారులు కూర్చొడానికి ఇక్కడ చూపించిన విధంగా ముందుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ.వి.ఎం.లపై పూర్తి అవగాహన కలగి ఉండాలని,వాటిని ఏలా ఉపయోగించుకోవాలో తెలిసి ఉండాలని, ప్రతి చిన్న విషయాన్ని గమనించాలని,ఏ.ఎస్.డి. లిస్ట్‌లోని వారు ఏవరైనా ఓటు వేయడానికి వస్తే నిబంధనల ప్రకారం వారి గుర్తింపు కార్డును పరిశీలించి వారిని ఓటు వేయడానికి అనుమతించాలన్నారు.ప్రతి పది పోలింగ్ కేంద్రాలకు ఒక సెక్టార్ అధికారిని నియమించామని,ఏదైనా అనుమానంవస్తే వారిని సంప్రదించి నివృత్తి చేసుకోవాలని,మీకు బి.ఎల్.ఓ.లు,సెక్టార్ అధికారులు ఏన్నికల రోజు మీకు సహాయం చేస్తారన్నారు. ఏన్నికల నిర్వహణలో మీదే పూర్తి బాధ్యత అని, చెక్ లిస్ట్ ప్రకారం మీరు నడుచుకుంటే ఏలాంటి ఇబ్బందులు తలెత్తవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. ఈ సమావేశంలో ఏన్నికల సాధారణ పరిశీలకులు అహ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జరుగుతున్న ఏన్నికల కార్యక్రమంలో మీరు భాగస్వాములు కావడం చాలా గర్వకారణంఅని ఆయన చెప్పారు. ఏన్నికల నిర్వహణలో పూర్తి బాధ్యత వహించాలని,ఏలాంటి పొరపాట్లు జరుగకుండా నియమ నిబంధనలకు అనుసరించి ఏన్నికలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి లావణ్య,సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ మోసం : మంత్రి తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారంతో ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని సనత్ నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సనత్ నగర్ లోని సుభాష్ నగర్, సాయిబాబా నగర్, జై ప్రకాష్ నగర్, కైలాష్ నగర్ లలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు ప్రతి ఇంటా మంగళహారతులు పట్టి, ఇండ్ల పై నుండి పూలు చల్లుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. మా సమస్యలు పరిష్కరించిన, మాకు అన్ని విధాలుగా అండగా నిలిచిన శ్రీనన్న కే మా ఓటు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయలేక చేతులెత్తేశారని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కూడా తప్పుడు హామీలతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ నాయకులు మోసపూరిత, అమలుకు సాధ్యం కాని హామీలను ఇస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ని కాంగ్రెస్ నాయకులకే గ్యారెంటీ లేదు కానీ.. వారు చెప్పే గ్యారెంటీలను ఎవరు నమ్ముతారని అన్నారు. ప్రజలు ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృఎద్ధి జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన అభివృఎద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నందున ఖచ్చితంగా మూడోసారి తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. మంత్రి వెంట కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ శేఖర్, మాజీ అధ్యక్షుడు ఖలీల్, నాయకులు బాల రాజ్, సరాఫ్ సంతోష్,నోమాన్, సురేష్ గౌడ్, కర్నాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాజేష్, పుష్పాలత తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమం బీజేపీతోనే సాధ్యం : బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ :ప్రజలు అభివృఎద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్నారని, అది బీజేపీ పార్టీతోనే సాధ్యమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం దూలపల్లి ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బీజేపీ ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా ప్రజలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గతంలో దూలపల్లి ప్రజల ఆశీర్వాదంతో నేను ఎమ్మెల్యేగా గెలిచానని, పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలకు సేవ చేశానని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే దూలపల్లికి చేసిందేమి లేదని, దూలపల్లిలో ఈ బీఆర్ఎస్ ఎమ్మెల్యే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలే, పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలెదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల దొంగ మాటలు నమ్మొద్దని, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికలయ్యాక మళ్ళీ కనబడరని అన్నారు. గతంలో తాను దూలపల్లి లో ఇండ్ల పట్టాలు ఇప్పించినానని, తుమ్మర్ చెరువు కోసం కొట్లాడి, ఎమ్మెల్యేగా గెలిచాక తుమ్మర్ చెరువును సుందరీకరిస్తానని అన్నారు. మళ్ళీ గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్కుంటానని, అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటానని, దూలపల్లిని అభివృఎద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనను గెలిపించాలని అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ నాయకులు, దూలపల్లి బీజేపీ నేతలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# జనసేనకు రఘురామ కృష్ణంరాజు ప్రచారం

**-జనసేన ప్రచారానికి రఘురామ కృష్ణంరాజును ఆహ్వానించిన ప్రేమ్ కుమార్**

**-క్షత్రియ సెటర్ల్ ఓట్లపై తీవ్ర ప్రభావం -జనసేన గెలుపుకు ఆస్కారం?**



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలకు నరసాపురం పార్లమెంట్ సభ్యులు రఘు రామకృఎష్ణంరాజును ఆహ్వానించారు కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జనసేన మిత్ర పక్షాలుగా కొనసాగుతూ కూకట్ పల్లి నియోజకవర్గం లో బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ఉమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పోటీ చేస్తున్నారు. ఈ తరుణంలో నరసాపురం పార్లమెంట్ సభ్యులు రఘు రామకృఎష్ణంరాజు ప్రచార నిర్వహిస్తే క్షత్రియ సామాజిక వర్గంతో పాటు ఇతర సెటిలర్ ఓట్లు తమకు ఉపయోగపడతాయి అన్న విధంగా రఘు రామకృఎష్ణం రాజుతో జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చర్చించారు. ఈ తరుణంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో రఘురామ కృఎష్ణంరాజు జనసేన అభ్యర్థి గెలువు కోసం ప్రచారం చేస్తే మరింత మెరుగయ్యే అవకాశం ఉన్నట్లు ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

### బిజెపి ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ :బిజెపి ప్రభుత్వం తోనే తెలంగాణ అభివృఎద్ధి సాధ్యమని, తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం పడగొట్టి బిజెపి ప్రభుత్వాన్ని గెలిపించుకునే బాధ్యత ప్రజలందరిపై ఉందని, నరేంద్ర మోడీ వల్లే దేశం అని రంగాల్లో అభివృఎద్ధి సాధిస్తుందని బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో కురుమ సంఘం నాయకులతో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కు తమ సంపూర్ణ మద్దతు తెలియజేసారు. చంద్రగిరి నగర్ లో కమలం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ విజ్ఞప్తి చేశారు.



బీ ఆర్ ఎస్ బీ జే పీ నుండి పెద్ద ఎత్తున నేతలు కాంగ్రెస్ లో చేరారు. ముషీరాబాద్ కాంగ్రెస్ కార్యాలయం లో ఈ చేరికలు జరిగాయి. ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నేతలను ఆహ్వానించారు. ఈ నియోజక వర్గం లో కాంగ్రెస్ నీ నేతలంతా గెలిపించాలని కోరారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.



ముషీరాబాద్‌కు చెందిన కెసిఆర్ అభిమాన సంఘం అధినేత రామ్ ప్రతాప్ రాయ్ శ్రీ వాత్సవ్ బీ ఆర్ ఏస్ గెలువుకు కృఎషి చేస్తున్నారు. నగరం నుండి కెసిఆర్ పోటీచేసే గజ్వేల్ నియోజక వర్గానికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. రోజూ 60కి.మీ.వెళ్లి వస్తున్నారు. పింక్ కార్ తయారు చేసి రోజూ ప్రచారం చేస్తున్నారు. ఈ కార్ 2016 నుండి తెలంగాణ ప్రచార రథం గా 365 రోజులు ప్రచారం లో ఉంచడం వీరి ప్రత్యేకత. ముషీరాబాద్ మేజర్ న్యూస్

# ఎర్రగడ్డలో అజారుద్దీన్‌కు ఘన స్వాగతం

### మీ వెంటే ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని ఆశీర్వాదం



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. మీ వెంటే ఉంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపు తమ వంతు కృషి చేస్తామని ఎర్రగడ్డ డివిజన్ మైనార్టీ సోదరులు జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ అజారుద్దీన్‌కు మద్దత్తు తెలిపారు. డివిజన్ పరిధిలోని నూర్ మజ్జీద్, జామీ మజ్జీద్, మహ్మదీయా మజ్జీద్, నేతాజి నగర్, సుల్తాన్‌నగర్ నట్‌రాజ్‌నగర్ తదితర బస్తీలలో అజారుద్దీన్ శక్రవారం పర్యటించారు. మత పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో అజారుద్దీన్‌కు ఘన స్వాగతం పలుకుతూ అధిక సంఖ్యలో ఓటర్లు కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గుచూపుతున్నారు తప్పకుండా మీరు విజయం సాధిస్తారని ఆశీర్వధించారు. అజారుద్దీన్ మాట్లాడుతూ కులమతాలకతీతంగా రాష్ట్రంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాల్లన్నదే కాంగ్రెస్ పార్టీ అభిమతం తెలంగాణ ప్రజల అభిష్టం మేరకు సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేసిన సందర్భాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఏనాటికైన ప్రజల సంక్షేమం కోసం పోరాడే పార్టీ కాంగ్రెస్ ఒక్కటే అని ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రజల క్షేమం మేరకు ఆరు గ్యారెంటీ పథకాలు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తుందని పేర్కొన్నారు. హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్సి రాములు నాయక్ నేతలు మోసిన్ ఖురేషి , రవి గౌడ్, పోతరాజు నర్సింగ్, జావిద్, మన్సూర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్టాండర్డ్ గ్లాస్‌లో ఆసాహీ రూ.200 కోట్ల పెట్టుబడి

Standard Glass
Customer Inspired Excellence

హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్లాస్ లైన్డ్ ఎక్విప్మెంట్ రంగంలో ఉన్న హైదరాబాద్ సంస్థ స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీలో ఇంజనీర్డ్ గ్లాస్ సిస్టమ్స్ తయారీ కంపెనీ అసాహీ గ్లాస్ప్లాంట్ (ఏజీఐ జపాన్) రూ.200 కోట్లు పెట్టుబడి పెట్టింది. దీంతో స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీలో ఏజీఐ జపాన్, జీఎల్ హాకో, అనుబంధ కంపెనీలకు మైనారిటీ వాటా దక్కుతుంది. ఏజీఐతోపాటు ఆ సంస్థకు చెందిన కస్టమర్లు ఆశించే స్థాయిలో కఠిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ప్రైవేట్ లేబుల్ ఏర్పాట్లు, సహ-బ్రాండింగ్, విడిభాగాల సరఫరాను ఈ భాగస్వామ్యంలో భాగంగా అమలు చేస్తారు. జీఎల్ హాకో ఉత్పత్తులను పెద్ద ఎత్తున మార్కెట్ చేయడంతోపాటు గ్లాస్-లైన్డ్ రియాక్టర్ల భద్రతను పెంపొందిస్తూ ఎస్ఈఎఫ్ గ్లాస్ టెక్నాలజీని రూపొందించాలని స్టాండర్డ్ గ్రూప్ లక్ష్యంగా చేసుకుంది. జపనీస్ విపణిలోకి తమ సంస్థ ప్రవేశాన్ని ఏజీఐ జపాన్ సులభతరం చేస్తుందని స్టాండర్డ్ గ్రూప్ ఎండీ నాగేశ్వర రావు కందుల ఈ సందర్భంగా తెలిపారు. 36 ఎకరాల్లో ప్లాంటు.. ఏజీఐ జపాన్ సీఈవో యసుయుకి ఇకేడ 2023 మార్చి నుంచి స్టాండర్డ్ గ్లాస్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్నారు. అంతర్జాతీయంగా తమ సంస్థ విస్తరణకు ఇకేడ సాయపడుతున్నారని నాగేశ్వర రావు వెల్లడించారు. ఈ పెట్టుబడి వ్యాపార అవకాశమేగాక అసాధారణ వ్యాపార భాగస్వామ్యం పెంపొందించి, వాటాదారులకు గణనీయంగా రాబడిని అందిస్తుందని చెప్పారు. హైదరాబాద్ సమీపంలో 36 ఎకరాల్లో భారీ స్థాయిలో గ్లాస్ ఎక్విప్మెంట్ తయారీ ప్లాంటును స్టాండర్డ్ గ్లాస్ నిర్మిస్తోంది. వెల్డింగ్ రోబోలు, సెమీ ఆటోమేటెడ్ కట్టింగ్, బెండింగ్, వెల్డింగ్ మెషినరీ, అధునాతన వెల్డింగ్ పవర్ సోర్సెస్తో సహా అత్యాధునిక మెషినరీని నెలకొల్పుతున్నారు. ఉత్పత్తి నాణ్యతను పెంచడం, తక్కువ సమయంలో తయారీ చేపట్టాలన్న లక్ష్యంగా సాంకేతికతను జోడిస్తున్నారు. స్టాండర్డ్ గ్రూప్ 2012లో ప్రారంభమైంది. టర్నోవర్ రూ.750 కోట్లు ఉంది.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బీజేపీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: బీజేపీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నది. గురువారం రాత్ర హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఎన్నికల ప్రచారం లో భాగంగా డివిజన్ పరిధిలోని సిద్ధార్థ కాలనీ, శివశక్తి నగర్, సాయి కాలనీ ఫేస్ -1,-2, హనుమాన్ నగర్, వెంకటేశ్వరా కాలనీతో పాటు పలు కాలనీల్లో పాదయాత్ర నిర్వహించి, ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ సామ రంగారెడ్డికి ఓటు వేయాలని కాలనీ వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

● దండుగా కదులుతున్న అభ్యర్థి మధు యాష్కీగౌడ్ ● పెద్ద ఎత్తున తరలివస్తున్న హస్తం నేస్తాలు ● ర్యాలీలు, సభలకు సూపర్ స్పందన
● కాంగ్రెస్ వెన్నంటే ఉంటామని చెబుతున్న ప్రజలు ● ఎల్బీనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కదులుతున్న కార్యకర్తలు
● ఇంటింటికీ తిరుగుతూ మ్యానిఫెస్టో వివరిస్తున్న కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నేతలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతున్నది. ఇప్పటికే నియోజకవర్గాన్ని పలు మార్లు చుట్టి వచ్చిన అభ్యర్థి మధు యాష్కీ గౌడ్, మరోమారు దండై కదులుతున్నాడు. ఇంటింటికీ తిరుగుతూ ఓటు వేయమని అభ్యర్థిస్తున్న ఆయనకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నది. మధు యాష్కీ గౌడ్ నిర్వహిస్తున్న సభలు, ర్యాలీలకు హస్తం నేస్తాలు దండై కదిలి వస్తున్నారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నేతలు కలిసి ఇంటింటికీ తిరుగుతూ మ్యానిఫెస్టో వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ వెన్నంటే మేమున్నామంటూ ప్రజలు భరోసా కల్పిస్తున్నారు. హస్తం ప్రచారానికి వస్తున్న స్పందనతో ఈసారి ఎల్బీనగర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమని అంటున్నారు స్థానిక ప్రజలు.

**మధు యాష్కీ ప్రచారానికి విశేష స్పందన..** కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన వస్తున్నది. నియోజకవర్గంలోని ఏ కాలనీ, గల్లీలకు వెళ్లినా ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మంగళ హారతులతో స్వగతం పలుకుతున్నారు. ర్యాలీలకు దారి పొడవునా పూలు చల్లుతూ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఓటు అభ్యర్థించేందుకు వెళ్లిన అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ను ఆశీర్వదించి, తమ ఓటు నీకేనంటూ భరోసా కల్పిస్తున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ సభ ఏర్పాటు చేసినా జనం తండోపతండాలుగా వస్తూ హస్తం పార్టీయే మా నేస్తం అంటూ గొంతెత్తి చాటుతున్నారు. ఎల్బీనగర్లో మధు యాష్కీ గౌడ్ తోనే తమ సమస్యలు తీరుతాయంటూ ముందుకు సాగుతున్నారు.

**ప్రజల్లోకి వెళ్తున్న కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నేతలు, కార్యకర్తలు..** హస్తం పార్టీతో జట్టు కట్టి పార్టీ గెలువు కోసం కృాఎషి చేస్తున్న కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నేతలు, కార్యకర్తలు మ్యానిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పార్టీ కండువాలను కప్పుకొని, మ్యానిఫెస్టో చేతభూని ప్రచారం చేస్తున్నారు. ఓటర్ల చేతుల్లో చేయివేసి చేయి గుర్తుకు మీ ఓటు వేయాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలువుతోనే అభివృాఎద్ధి మలువు అంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. నేతలు, కార్యకర్తలు నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నది. ముఖ్యంగా ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, స్థానిక నేతలతో నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. మధు యాష్కీని గెలుపించుకుని ఎల్బీనగర్ను ప్రగతి వైపు నడిపిద్దామని పిలువునిస్తున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో కాంగ్రెస్ ప్రచారంలో దూసుకుపోతున్నది. ఈ డివిజన్లలోని ప్రజలు కూడా స్వచ్ఛందంగా పార్టీ ప్రచారానికి వస్తూ కాంగ్రెస్ పార్టీ వెన్నంటే తాము ఉంటామంటున్నారు. కాంగ్రెస్ ప్రచారానికి వస్తున్న స్పందనతో ఎల్బీనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమని తెలుస్తున్నది. మధు యాష్కీగౌడ్ గెలువు ఇక నల్లేరుపై నడకే అని అంటున్నారు రాజకీయ పరిజ్ఞానులు.

## అవినీతితో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను గద్దె దించాల్సిన సమయం వచ్చింది

● నియంత పాలనకు స్వస్తి పలకండి ● జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరా నగర్‌లో కాంగ్రెస్ విస్తుత ప్రచారం
● ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అవినీతి తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని, ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరా నగర్ లో శుక్రవారం రాత్ర ప్రచారం నిర్వహించారు. రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చిన బిఆర్ఎస్ కి ప్రజలు బుద్ది చెప్పాలని , కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బీసీ బందు, మైనారిటీ బందు, పథకాలను బిఆర్ఎస్ బంధు లాగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని, అవినీతి తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని, ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల తెలంగాణగా చేసింద్రు అని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని విజయ రెడ్డి గుర్తు చేశారు. పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది.. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు , పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అన్ని వర్గాలకు సమన్యాయం

## సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ




సనత్ నగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు సమన్యాయం లభిస్తుంది అని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ గారు అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గం లోని అమీర్పేట్ డివిజన్ అమీర్పేట్ డివిజన్లోని బుద్ధ నగర్ అంకమ్మ బస్తి, సిక్ వాడి తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమ గారు మాట్లాడుతూ... మేనిఫెస్టో విడుదలతో ప్రజలకు తమపై పూర్తి నమ్మకం ఏర్పడిందని అన్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ తేదీలతో సహా ప్రకటించామని ఆ దమ్ము ఇవే పార్టీలకు లేదని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు మేనిఫెస్టోలో అవకాశం లభించిందని సమ సమాజ నిర్మాణం కోసం ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. బికె గూడ మసీదు వద్ద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ గారు విస్తృాఎత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారని వారు ప్రకటించారు. అన్ని పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ మాత్రమే సంక్షేమం కోసం పాటుపడుతుందని అభిప్రాయపడ్డారు.

## లక్ష్మీనారాయణ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపిన బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్‌న్యూస్ : చర్లపల్లి డివిజన్, నెహ్రూ నగర్ కాలనీలో మేస్త్రిగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ సోమవారం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కి గురయ్యి గాంధీ హాస్పటల్ లో చికిత్స పొందుతూ గురువారం మృాఎతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు లక్ష్మీనారాయణ ఇంటికి చేరుకుని వారి అంత్యక్రియల్లో పాల్గొని విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, మీ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా మా ట్రస్టుహాయపడుతుందని దైర్యం చెప్పి, లక్ష్మీనారాయణ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## కాలనీ కమిటీలతో మధు యాష్కీ గౌడ్ సమావేశం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్లో చంద్రపురి కాలనీ, సహారా ఎస్టేట్ కమ్యూనిటీ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్స్, సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి పరుచుకుందామని, అందుకోసం కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆయా కాలనీల అధ్యక్షులు, కమిటీ మెంబర్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అహర్నిశలు కృషి చేద్దాం
## కె.యం. ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అందరం కలిసి అహర్నిశలు కృాఎషి చేద్దామని కె.యం. ప్రతాప్ అన్నారు. శుక్రవారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎఐసిసి జనరల్ సెక్రటరీ, మల్కాజిగిరి పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ అబ్జర్వర్ దీపా అనిల్, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం. ప్రతాప్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించి, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ గెలువుకు కృాఎషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ఇంటింటికి తీసుకెళ్లడం అందరి బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాచనోళ్ల లక్ష్మి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్యగౌడ్, ప్రభాకరరెడ్డి, అప్పలనాయుడు, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ రాష్ట్ర నాయకుడు చికోటి ప్రవీణ్

### చికోటి ప్రవీణ్‌తో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు ఎగబడిన బిజెపి కార్యకర్తలు, అభిమానులు .





హైదరాబాద్, మేజర్ న్యూస్: బీఆరెఎస్ పాలనలో గుండాయిజం, రౌడీయిజం పెరిగిపోయిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు చికోటి ప్రవీణ్ అన్నారు. గతంలో రౌడీలు, గుండాలు జనాలను బెదిరించే వారని ..ఇప్పుడు బీఆరెస్ ఎమ్మెల్యేలే రౌడీ లెక్క ప్రవర్తిస్తూ ప్రజలను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తో సహా బీఆరెఎస్ ఎమ్మెల్యేలు కమీషన్ల రూపంలో వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. మతతత్వ పార్టీ అని బీజేపీని విమర్శించే బీఆరెస్ నేతలు ప్రతీ రోజూ అసద్దుదీన్ ఓవైసీ సంకనాకుతారని చికోటి ప్రవీణ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అధికారి బదిలీ కావాలన్నా ఒవైసీ పర్మిషన్ కావాలని..బీఆరెస్ఎమ్మెల్యే అభ్యర్థులను నిర్ణయించాలన్న ఒవైసీ పర్మిషన్. కావాలని విమర్శించారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను కేసీఆర్ ఓవైసీ దగ్గర తాకట్టు పెట్టారని మండిపడ్డారు. హోంమంత్రి మహమూద్ అలీ కేసీఆర్ పాలనను హజ్రత్ ఉమర్ ఖలీఫాతో పాలనతో పోల్చడం సిగ్గు చేటన్నారు. హజ్రత్ ఉమర్ ఖలీఫాకు తొమ్మిది మంది భార్యలు అని ఎద్దేవాచేశారు. ఎంతో మంది షియా ముస్లింలను ఊచకోత కోసిన వ్యక్తి హజ్రత్ ఉమర్ ఖలీఫా అని విమర్శించారు. ఎల్బీ నగర్ లో సుధీర్ రెడ్డి కబ్జాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని చికోటి ప్రవీణ్ గారు ఆరోపించారు. తన ఆస్తులను కాపాడుకోవడానికి సుధీర్ రెడ్డి బీఆరెస్ లో చేరారని ఆరోపించారు. వానాకాలంలో వరదలు వస్తే ఎల్బీ నగర్ సముద్రాన్ని తలపిస్తుందని ..జనాలు పడవలు వేసుకుని పోవాల్సిన దుస్థితి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. సుధీర్ రెడ్డి పార్టీ మారి ఎల్బీ నగర్ నియోజకవర్గాన్ని ఎం అభివృద్ధి చేశాడని ప్రశ్నించారు. లోకల్ అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ ... ఎప్పుడైనా ప్రజల కష్టాల్లో ఉన్నప్పుడు పరామర్శించారా అని నిలదీశారు. కానీ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి నిత్యం ఎల్బీ నగర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. ప్రతీ ఒక్క ఓటరు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి సామ రంగారెడ్డిని గెలిపించాలని చికోటి ప్రవీణ్ కోరారు. ఎల్బీ నగర్ నియోజకవర్గంలోని చైతన్య పురి డివిజన్ లో బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డికి మద్దతుగా చికోటి ప్రవీణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన చికోటి ప్రవీణ్ గారికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. చికోటి ప్రవీణ్ గారిని ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలో చికోటి ప్రవీణ్ తో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు బిజెపి కార్యకర్తలు, అభిమానులు ఎగబడ్డారు.

## వివేకానంద హైస్కూల్ చైర్మన్ కమలేష్ కుమారిని సత్కరించిన పాఠశాల సిబ్బంది



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ ఉషోదయకాలనీలోగల ప్రముఖ విద్యా సంస్థ అయిన వివేకానంద ఉన్నత పాఠశాల చైర్మన్ కమలేష్ కుమారి అమెరికా దేశం పర్యటనను ముగించుకుని శుక్రవారం నగరానికి విచ్చేసి,వివేకానంద హైస్కూల్‌లో తిరిగి విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా విదేశీ పర్యటనను ఎంతో దిగ్విజయంగా నిర్వహించిన పాఠశాల చైర్మన్ కమలేష్‌కుమారిని ప్రత్యేకంగా పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్‌రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ రయీస్ ఫాతీమాలు ప్రత్యేకంగా చైర్మన్ కమలేష్ కుమారికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం కమలేష్‌కుమారి మాట్లాడుతూ అమెరికా దేశంలో విద్యార్థులకు బోధిస్తున్న విధానంపైకూడ తాను ప్రత్యేకంగా అధ్యయనం చేయడం జరిగిందని,తమ పాఠశాలలో ప్రత్యేకంగా వివేకానందుడు , దేశ యువతకు బోధించిన బోధనలను,ఆయన ఆశయ సాధనకు తమ పాఠశాల పెద్దపీటంవేసి,విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలతోపాటు మంచి సభ్యత,సంస్కారాలుకూడ విద్యార్థులకు నేర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల టీచర్లు,విద్యార్థిని,విద్యార్థులుకూడ పాఠశాల చైర్మన్ కమలేష్ కుమారికి ప్రత్యేకంగా విదేశీ పర్యటన స్వదేశీయానం శుభకాంక్షలు తెలియజేశారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా నవీన్ యాదవ్

- ఇటీవల కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన నవీన్ యాదవ్
- నవీన్ యాదవ్ పుట్టిన రోజు కానుక అందించిన ఏఐసీసీ
- జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు శక్తీ వంచన లేకుండా పని చేస్తా అంటున్న నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గా ఇటీవల కాంగ్రెస్ చేరిన జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ నవీన్ యాదవ్ ని నియమిస్తూ ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మాణిక్ రావు థాకరే ఆదేశాలు జారీచేశారు. ఏఐసీసీ ప్రకటన తో శుక్రవారం జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం ఎక్కువైంది. నవీన్ యాదవ్ .. ఈ పేరు వినగానే యువత లో తెలియని ఆనందం, ధైర్యం. యూత్ ఐకాన్ గా నగరం లోనే నవీన్ యాదవ్ కి మంచి పేరుంది. ఎన్నికల్లో నవీన్ యాదవ్ ధీగుతేనే తప్ప జూబ్లీహిల్స్ లో ఎన్నికల వాతావరణం వేడెక్కదు అంటుంటారు అనేక మంది. ఇటీవల జరిగిన ఎన్నో పరిణామాల మధ్య నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యారు. మొదట నవీన్ యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసినప్పటికి జూబ్లీహిల్స్ మార్పు కోరి కాంగ్రెస్ లో చేరారు. నవీన్ యాదవ్ చేరిక తో జూబ్లీహిల్స్ లో యువతకు మంచి ఉత్సాహం వచ్చింది.



## గోషామహల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే టి. రాజాసింగ్ గోడేకిఖబర్‌లో ఏన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగానున్న చారిత్రాత్మకమైన శ్రీసంకట్ హరణ్ హనుమాన్‌జీ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారిఅమిత్ వ్యాస్ ప్రత్యేకంగా ఏమ్మెల్యే రాజాసింగ్‌ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలువురు బి.జె.పి. నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లల్లో రిఫ్రాక్టివ్ ఎర్రర్ పై అవగాహన కోసం హైదరాబాదులో 19న చిల్డ్రన్స్ ఐ కేర్ వాక్

### - ఈ వాక్‌లో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్, 2023: పిల్లల్లో రిఫ్రాక్టివ్ ఎర్రర్ (వక్రీభవన లోపాలు) పై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో చిల్డ్రన్స్ ఐ కేర్ వీక్‌లో భాగంగా ఈనెల 19వ తేదీ ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్‌లోని కల్లం అంజి రెడ్డి క్యాంపస్ దగ్గర చిల్డ్రన్స్ ఐ కేర్ వాక్ నిర్వహించనున్నట్లు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్వీపీఈఐ, హైదరాబాద్) పీడియాట్రిక్ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ రోహన్ నలవాడే తెలిపారు. రిఫ్రాక్టివ్ ఎర్రర్ ను సకాలంలో గుర్తించడం, చికిత్స చేయడం ద్వారా 'ప్రకాశవంతమైన భవిష్యత్తు కోసం స్పష్టమైన దృష్టి'ని అందించగలమన్నారు. ఐబాల్ సైజులో సహజమైన వ్యత్యాసాల కారణంగా రిఫ్రాక్టివ్ ఎర్రర్ సంభవిస్తుందన్నారు. మనం చిత్రాలను ఎలా ప్రాసెస్ చేస్తామన్న దానిపై ప్రభావం చూపుతుందన్నారు. ఇది అర్థం కావాలంటే మన కంటిని కెమెరాగా, రెటీనాను ఫిల్మ్‌గా ఊహించుకోవాలని తెలిపారు. కంటి ఆకారం కాంతిని కళ్ళ వెనుక ఉన్న ఈ 'ఫిల్మ్' పై సరిగ్గా దృష్టి పెట్టేటప్పుడు ఈ లోపాలు సంభవిస్తాయని పేర్కొన్నారు. రిఫ్రాక్టివ్ ఎర్రర్ రకాలు మయోపియా (సమీప దృష్టిలోపం), హైపర్‌మెట్రోపియా (దూరదృష్టి), ఆస్టిగ్మాటిజం (కంటిని ఒక దిశలో బాగా కేంద్రీకరించడం) ఉన్నాయన్నారు. పిల్లలు తరచూ రోజువారీ పనులతో పోరాడుతున్నారని తెలిపారు. చదివేటప్పుడు తలనొప్పి, కంటి అలసట ఉంటుందన్నారు. రిఫ్రాక్టివ్ ఎర్రర్ కు అనుగుణంగా మెల్లకన్ను కూడా వృద్ధి చెందవచ్చని తెలిపారు. అంధత్వానికి ప్రధాన కారణంగా ఉద్భవిస్తున్న ఈ రిఫ్రాక్టివ్ ఎర్రర్ ను ప్రముఖంగా చెప్పవచ్చన్నారు.20 శాతం దృష్టి లోపం ఉన్న వ్యక్తులు అడ్రస్ చేయని రిఫ్రాక్టివ్ ఎర్రర్ తో పోరాడుతున్నారని తెలిపారు. ఈ ఆందోళనకర గణాంకం తక్షణ దృష్టిని కోరుతుందన్నారు. 2050 నాటికి ప్రపంచ జనాభాలో దాదావు సగం మంది (5 బిలియన్లు) ప్రభావితమవుతారని అంచనాలు సూచిస్తున్నాయని తెలిపారు. పట్టణాలలో 48 శాతం మంది పిల్లలు 2050 నాటికి మయోపియాతో పోరాడవచ్చన్నారు. తల్లిదండ్రులలో ఒకరు లేదా ఇద్దరికీ మయోపియా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. పని దగ్గర ఎక్కువసేపు ఉండటం, ఎక్కువ స్క్రీన్ సమయం, బహిరంగ కార్యకలాపాలు లేకపోవడం తదితర మయోపియాకు దారితీస్తాయన్నారు. దుమ్ము, పొగకు గురికావడం వల్ల కంటి అలర్జీలు ఏర్పడతాయన్నారు. నిరంతరంగా కళ్లను రుద్దడం వల్ల ఆస్టిగ్మాటిజం ప్రమాదాన్ని పెంచుతుందన్నారు. ఈ పరిస్థితులు పిల్లలపై తీవ్రంగా ఉంటుందన్నారు. టెలివిజన్ చూడటంలోనూ బ్లాక్‌బోర్డ్‌ను స్పష్టంగా చూడటంలోనూ ఇబ్బంది పడటం, తరచూ తలనొప్పి, కళ్ళు చిట్లడం తదితర సంకేతాలు ఉంటే సరైన కంటి సంరక్షణ తప్పనిసరన్నారు.

**రిఫ్రాక్టివ్ ఎర్రర్ నిర్ధారణ, చికిత్స** రిఫ్రాక్టివ్ ఎర్రర్ ముందుగానే గుర్తించి చికిత్స చేయించుకోవాలన్నారు. దీనికి ఒకటి, మూడు, ఐదు సంవత్సరాలలో కంటి పరీక్షలు చాలా ముఖ్యమన్నారు. ఈ సమస్యకు అద్దాలు లేదా కాంటాక్ట్ లెన్స్‌లతో చికిత్స చేయవచ్చన్నారు. కానీ, గ్లాస్ ప్రిస్క్రిప్షన్‌లో మార్పులను తనిఖీ చేయడానికి రెగ్యులర్ ఫాలో-అప్‌లు అవసరమన్నారు.



తెలుగు విశ్వవిద్యాలయం లో శ్రీ కృష్ణ రాయ బారం ఘట్టాన్ని ప్రదర్శించారు.చెన్నూరు ఆంజనేయ రెడ్డి డాక్టర్.కృష్ణయ్య పద్మభూషణ్ డ్చాటక్టర్ పద్మ నాట్డభయ్య డాభీక్టర్ డీ ఏస్ మూర్తి నీలం లు అతిధులుగా హాజరయ్యారు. కళా కారులను అభినందించారు..

**ముషీరాబాద్.మేజర్ న్యూస్**

## టి.ఎన్.జి.ఓ. హైదరాబాద్ జిల్లా సిటీ కాలేజీ యూనిట్‌కు నూతన కార్యవర్గం ఏర్పాటు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) ఆదేశాలమేరకు ప్రభుత్వ సిటీ కాలేజీ యూనిట్‌కు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా కె.ఆర్. రాజ్‌కుమార్,సహా ఎన్నికల అధికారిగా కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగాయి. యూనిట్ నూతన అధ్యక్షులుగానేనావత్ రాంకుమార్,కార్యదర్శిగా విమల్ కిశోర్ మిశ్రాలు ఎన్నిక కావడంతో, వారికి ఎన్నికల అధికారులు నియామక ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ప్రతినిధి బృందంకల్సి శుక్రవారం నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓ.జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనినీ,కేంద్ర సంఘం నాయకులు చంద్రశేఖర్,సభ్యులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఉమర్‌ఖాన్,కె.శ్రీనివాస్,వైదిక్,బి. శంకర్,ఖాలీద్‌లను శాలువాకప్పి ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు,వివిధ యూనిట్ల ప్రతినిధులు ఎం.డి. అబ్దుల్ రహీం,సాజీద్,ఖాజా అహ్మదుద్దీన్,నాల్గవ తరగతి యూనిట్ సభ్యులు మల్లికార్జున్‌లు పాల్గొన్నారు. అనంతరం డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన యూనిట్ సభ్యులందరికి జిల్లా యూనియన్ తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో బంగారు తెలంగాణ ఏర్పాటుకు,9వ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో ఉద్యోగులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### గోషామహల్ నియోజకవర్గంనుంచి పోటీచేస్తున్న అభ్యర్థులు ఎన్నికల తేదీ ముందే ఖర్చుల వివరాలను తనిఖీ చేసుకోవాలి- ఆర్.ఓ. వి.విక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః

గోషామహల్ నియోజ కవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల సందర్భంగా చేస్తున్న ఖర్చుల వివరాలను పోలింగ్ తేదికంటే ముందుగానే మూడు సార్లు పూర్తిగా తనిఖీ చేసుకోవాలని గోషామహల్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. విక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నియమ నిబంధనల ప్రకారం కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకుల ఆధ్వర్యంలో ఖర్చులకు సంబంధించి తనిఖీలకోసం ఈనెల 20,24,27 తేదిల్లో చేపట్టేందుకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు, ఆయా తేదిల్లో ఉదయం 10.30 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటలవరకు ఖర్చుల వివరాలను వ్యక్తిగతంగా లేదా అభ్యర్థి ధృవీకరించిన ఏజెంట్‌ద్వారా అధికారులకు ఖర్చుల వివరాలను అందజేయాల్సి ఉంటుందని రిటర్నింగ్ అధికారి వి. విక్టర్ పేర్కొన్నారు.

## మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

కందుకూరు, మేజర్ న్యూస్( నవంబర్ 17): మహేశ్వరం నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి, జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ యండి అఫ్జల్ బేగ్ ఆధ్వర్యంలో నేదునూరు గ్రామ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దుల మల్లయ్య యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు గంగుల నిఖిత రాకేష్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అవినీతి పాలనను అరికట్టడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి,ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ ఆంజనేయులు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి వరికుప్పల బాబు, సీనియర్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్, వార్డు సభ్యులు ఎగిరిశెట్టి నర్సింహా, గడిగె రాములు గౌడ్, సిల్వేరు పరమేశ్వర్,అంకగాళ్ల దర్శన్, యండి శైబాజ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం కార్యదర్శిగా ఢిల్లీ శ్రీధర్



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబరు 17): కందుకూరు మండలంలోని లేమూరు గ్రామానికి చెందిన ఢిల్లీ శ్రీధర్ మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శిగా నియమించారు. శుక్రవారం మంత్రి సబితా ఇంద్ర రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న శ్రీధర్ మాట్లాడుతూ...నా పైన నమ్మకంతో పదవి ఇచ్చినందుకు సబితా ఇంద్రారెడ్డికి ఎల్లవేళలా ఋణ పడి ఉంటానని సబితా ఇంద్ర రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తానని భారీ మెజారిటీ తో గెలవడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మండల అధ్యక్షులు మన్నే జయందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ దేవరశెట్టి చంద్ర శేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు గంగాపురం లక్ష్మీ నరసింహారెడ్డి, అనేగోని అంజయ్య గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్ రెడ్డి, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘ నాథ్, రెడ్డి నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ చిర్ర సాయిలు సర్పంచ్ మంద సాయిలు, ఎంపీటీసీ కాకి రాములు, కుమార్, రైతు విభాగం అధ్యక్షులు సోలిపేట అమరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ సర్పంచ్ దేరంగుల జంగయ్య, సీనియర్ నాయకులు దేశం కృష్ణ రెడ్డి, గుల్వి జైపాల్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### కార్వాన్‌లో అన్ని వర్గాల ప్రజల సమస్యలు తీర్చాను ఏన్నికల్లో హ్యాట్రిక్‌ను సాధిస్తా-కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగోల్కొండ మోతి దర్వాజాలో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజ్లీస్ పార్టీ నేతలు ప్రత్యేకంగా ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ను,మజ్లీస్ పార్టీ యు.పి.రాష్ట్ర అధ్యక్షులు షౌకత్ అలీ,బీహర్ రాష్ట్రం తరపున ఆదిల్ హసన్‌లు పాల్గొన్నారు. వారిని పార్టీ నిర్వాహకులు ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ మాట్లాడుతూ కార్వాన్ నియోజకవర్గంలో పలు సమస్యలను పరిష్కరించి, స్థానిక ఆదరణను చూరగొన్నానని,వచ్చే ఏన్నికల్లో కార్వాన్ మజ్లీస్ పార్టీ అభ్యర్థిగా తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే,తప్పకుండా తాను హ్యాట్రిక్ రికార్డును సాధిస్తానని ఆయన జోస్యం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ కార్పొరేటర్లు, నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### 'కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్‌కు జనసమితి సంపూర్ణ మద్దతు'

**జనసమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్యకు స్వాగతం పలికిన 'అంజన్'**



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ కు జనసమితి సంపూర్ణ మద్దతు పలికింది. ముషీరాబాద్‌లోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జరిగిన సభలో జనసమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నరసయ్యకు అంజన్ స్వాగతం పలికారు. జనసమితి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సభకు హాజరై కాంగ్రెస్‌కు మద్దతు పలికింది. తనకు జనసమితి మద్దతు పలక డంపై అంజన్ హర్షం వ్యక్తం చేసారు.గత ఎన్నికల్లో కూడా జనసమితి కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చిందని గుర్తుచేసారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జేఏసీ కన్వీనర్‌గా ప్రొ.కోదండరామ్ చేసిన సాహసోపేత ఉద్యమకార్యాచరణలు తెలంగాణ సాధనలో కీలక భూమిక వహించాయని అన్నారు. జనసమితి నేత ఎం. నరసయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశపాలన ,కుటుంబపాలన ఉందని, ఇది పోవాలని కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం నియోజకవర్గంలో పూర్తిగా క్షేత్రస్థాయిలో జనసమితి పార్టీ శ్రేణులు పనిచేస్తాయని ప్రకటించారు. తెలంగాణ జనసమితి గ్రేటర్ జనసమితి ప్రధానకార్యదర్శి బట్టల రాంచందర్, ముషీరాబాద కన్వీనర్ మెరుగు శ్రీనివాస్‌యాదవ్, నగర బీసీ సెల్ అధ్యక్షుడు జస్వంత్, తో పాటు జనసమితినేతలు-రవీందర్ యాదవ్,అజయ్‌గౌడ్, కాకునూరి సుధాకర్, పవన్, వెంకటయ్య జైపాల్ రెడ్డి,సురే శ్, కేవీరాజు,రమేశ్, శ్రీనివాస్ ,మల్లేశ్‌లు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే దాడులా?

**-ఆశీర్వదించండి -పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా**

**-అవినీతి రహిత ఎల్బీనగర్ అభివృద్ధి నా లక్ష్యం**

**-ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్**




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :లింగోజిగూడ డివిజన్లో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మార్పు కోసం మధుయాష్కీ గౌడ్ కార్యక్రమానికి డివిజన్ ప్రెసిడెంట్ మల్లారవు శ్రీనివాస్,డివిజన్లోని అన్ని కాలనీల ప్రెసిడెంట్లు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు సమయం లేకపోవడం వల్ల మీ అందరిని కలవలేకపోయినా, అయిపోయాక మీ ఆశీస్సులతో ఎమ్మెల్యేగా 24 గంటలు అందుబాటులో స్థానికంగా ఉంటానని, ఒక్క అవకాశం ఇవ్వండి అని కోరారు. ప్రస్తుతం ఎమ్మెల్యే దౌర్జన్యాల పాల్పడుతూ, రౌడీయిజం చెలాయిస్తూ ప్రజలను బెదిరింపులు గురి చేస్తున్నాడు. తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసేవాడు ప్రజలను మోసం చేయడు అని గ్యారెంటీ ఉందా అని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే దాడులు చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నవాడిని తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎంత ఎదిగినా తల్లి ఒడికి చేరాలి, ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగిన నేను, నా తల్లిని చూసుకున్నట్లుగా నేను పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడం కోసం వచ్చాను.మీది మాటలకు ఉచిత హామీలు ఇవ్వను, కమిట్మెంట్తో మీకు సేవ చేయడానికి వస్తున్నాను అని అన్నారు.ఎల్బీనగర్ కనీస మౌలిక వసతులకు దూరంగా ఉంది.ప్రజలకు నివాసయోగ్యంగా ఉండాల్సిన ఎల్బీనగర్ ఇంత దీనస్థితికి ఎందుకు దిగజారింది అని వాపోయారు.వ్యక్తిత్వం లేని వ్యక్తి తన అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి పార్టీ మారాడు కాని అభివృాఎద్ధి కొరకు కాదు. నాకున్న పరిచయాలతో దేశ, విదేశాలనుంచి నిధులు తెచ్చి దేశంలోనే అత్యున్నత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. అవినీతి రహిత ఎల్బీనగర్ నా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవస్థానం డైరెక్టర్ జూపల్లి ప్రవీణ్ ,మరియు అనుచరులు,బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. టీజేఎస్ పల్లె వినయ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, ప్రవీణ్ రెడ్డి, రోహిత్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, వాసు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ తీర్థం పుచ్చుకున్న తెలంగాణ జన సమితి నాయకులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో టీజేఎస్ కుత్బుల్లాపూర్ యూత్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది టీజేఎస్ నాయకులు కార్యకర్తలు శుక్రవారం బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. కుత్బుల్లాపూర్ అభివృాఎద్ధి కూన శ్రీశైలం గౌడ్ తోనే సాధ్యమని భావించి, చింతల్ డివిజన్ రోడా మేస్త్రి నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపిలో చేరినట్లు వారు తెలిపారు. టీజేఎస్ నుంచి బిజెపిలో చేరిన వారిలో కుత్బుల్లాపూర్ టీజేఎస్ వైస్ ప్రెసిడెంట్ నర్సింగ్, మణి, టీజెఎస్ నాయకులు ఆనంద్, రవి, కృాఎష్ణ, గోపాల్, నరేందర్, ఆకాష్, కుమార్, ఆనంద్, అరుణ్, రమణ, శ్రీధర్, తేజ తదితరులు పాల్గొన్నారు.